

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV — STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 99 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 07, మార్చి 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్

## ప్రజాసంక్షేమ నిర్ణయాలకు ప్రభుత్వం

# ఆమోదం !





- ప్రభుత్వ పనితీరు పరిణితి చెందుతుంది
- ఎస్సీ వర్గీకరణ అనుమానాలను నివృత్తి పరుస్తున్న ప్రభుత్వం
- బీసీ కులగణనకు శాశ్వత పరిష్కారం మార్గం ఎంచుతున్నారు
- గ్రామస్థాయి వ్యవస్థల బలోపేతానికి జీపీవోల నియామకం
- క్యాబినెట్ నిర్ణయాల్లో ప్రభుత్వ పని తీరులో మార్పు
- ఆమోదయోగ్యమైన అంశాలను స్వల్పకాలంలోనే ఆమోదిస్తున్నారు
- ముఖ్యమంత్రి సేవను మనస్ఫూర్తిగా అభినందించాలి
- ప్రతిపక్షాలు గుప్పిస్తున్న అవమానాలను పట్టించుకోకండి : డాక్టర్ బరిగెల శివ



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-

దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును అభినందించాలని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన క్యాబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు లోతైన సమస్యల పరిష్కారానికి అద్యాయన మార్గాలను ఎంచుకొని ఆమోదయోగ్యంగా నిర్ణయించడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజా సేవకు కట్టుబడి ఉందని మరొకసారి నిరూపించుకున్నారన్నారు. ప్రభుత్వం చేసే పనితనంలో నిజాయితీ కనిపించాలంటే సంవత్సరాల కాలం పాటు పెండింగ్లో ఉన్న సమస్యలను

- మిగతా 3లో..



## స్టేట్ గెస్ట్ హౌజ్ ను ప్రారంభించిన మంత్రులు కోమటిరెడ్డి, పొన్నం


హైదరాబాద్(జై భీమ్ న్యూస్)

బేగంపేటలోని ప్రజా భవన్ ఆవరణలో స్టేట్ గెస్ట్ హౌస్ ను ప్రారంభించిన రాష్ట్ర రోడ్లు భవనాల సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రాష్ట్ర రవాణాశాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, స్టేట్ గెస్ట్ హౌజ్ భవన ప్రారంభోత్సవంలో చీఫ్ సెక్రటరీ శాంతికుమారి,తెలంగాణ ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్,ఆర్%డ%బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, జీఏడీ సెక్రటరీ రఘునందన్ రావు, ప్రోటోకాల్ డైరెక్టర్ వెంకట్ రావు,ఆర్%డ% బీసీఈ రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. స్టేట్ గెస్ట్ హౌస్ భవనాన్ని ఆసాంతం పరిశీలించిన మంత్రులు.అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గత కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం క్యాంపు ఆఫీసుగా వినియోగించిన భవనాన్ని ఆధునీకరించి స్టేట్ గెస్ట్ హౌస్ గా మార్చడం జరిగింది. స్టేట్ గెస్ట్ హౌస్ లో అన్ని వసతులతో ఇంటిని మరిపించాలా తీర్చిదిద్దడం జరిగింది.కేంద్ర ప్రభుత్వంలోని అధికారులు,వేరే రాష్ట్రాల నుంచి వచ్చే అతిధులకు, విదేశాల నుంచి వచ్చే అతిథులకు ఆతిథ్యం ఇవ్వడం కోసం ఈ స్టేట్ గెస్ట్ హౌస్ ని వినియోగంలోకి తేవడం జరిగింది.ఏ రాష్ట్రంలో లేనివిధంగా స్టేట్ గెస్ట్ హౌస్ ను సకల సౌకర్యాలతో ఫైవ్ స్టార్ హొటల్ లో మరిపించేలా తీర్చిదిద్దడం జరిగింది. వేరే రాష్ట్రాల నుంచి వచ్చే అతిథిల కోసం హొటళ్లలో గదులు కేటాయించి ప్రజాధనం వృధా చేయకుండా స్టేట్ గెస్ట్ హౌస్ ను వినియోగిస్తాం. ఇవ్వాల మేం ఎలాంటి ఖర్చులు లేకుండా సకల సౌకర్యాలతో కూడిన స్టేట్ గెస్ట్ ను వినియోగంలోకి తెచ్చాం. మాకు ఆడంబారాల కన్న అవసరాలు తీరడం ముఖ్యం,ప్రజాధనాన్ని ఒక్క రూపాయి వృధాగా పోనివ్వం.

## అప్పుల బాధతో దంపతుల ఆత్మహత్యాయత్నం

భర్త మృతి.. భార్య పరిస్థితి విషమం

ఆదిలాబాద్,మార్చి6((జై భీమ్ న్యూస్) :):




అటు ప్రకృతి కన్నెర్ర.. ఇటు ప్రభుత్వం నిర్లక్ష్యంతో రైతులు ఆత్మహత్య బాట పడుతున్నారు. ఆదిలాబాద్ జిల్లా నేరేడుకొండ మండలంలో ఓ రైతు దంపతులు అప్పుల ఇబ్బందులతో ఆత్మహత్యకు ఒడిగట్టారు. వీరిలో భర్త మృతి చెందగా భార్య పరిస్థితి విషమంగా ఉంది. మండలంలోని వడూర్కు చెందిన ఆడెపు పోశెట్టి(60), ఇందిరా(52) అనే రైతు దంపతులు ఆర్థిక సమస్యల కారణంగా పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డారు. పోశెట్టి మరణించగా భార్య ఇందిరాను చికిత్స కోసం రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. ఇద్దరి దంపతులకు మూడెకరాల భూమి ఉండగా ఇటీవల పత్తి కంది పంటలను సాగు చేశారు. వీరికి రెండు లక్షల 30 వేల వరకు అప్పులు ఉన్నాయి. పంట నష్టంతో పాటు వారికి ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ సైతం మాఫీ కాలేదు. ఇటీవల ఇద్దరు కూతుర్ల వివాహం చేయడంతో పాటు, నూతన గృహం సైతం నిర్మించినట్లు స్థానికులు తెలిపారు.

## మెట్రో రైలు ప్రాజెక్టులపై కేంద్రమంత్రితో

# బాబు చర్చలు

న్యూఢిల్లీ,మార్చి6((జై భీమ్ న్యూస్) :):

విశాఖ, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులపై చర్చలు ఫలప్రదం అయ్యాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. దిల్లీ పర్యటనలో భాగంగా గురువారం సాయంత్రం కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్తో సీఎం సమావేశమయ్యారు. రాష్ట్ర సామాజిక, ఆర్థిక, అభివృద్ధి ప్రాజెక్టుల గురించి చర్చించినట్టు సీఎం తెలిపారు. ఇది రాష్ట్ర ఆర్థిక ప్రగతికి దోహదపడుతుందని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఏపీకి సహకరిస్తున్నందుకు ఖట్టర్కు చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. విశాఖ పర్యటన ముగించుకొని నేరుగా దిల్లీ వెళ్లిన సీఎం.. కేంద్రమంత్రితో సుమారు అరగంట పాటు చర్చలు జరిపారు. ఈ రాత్రికి దిల్లీలోనే చంద్రబాబు బస చేయనున్నారు.





## 38వ జాతీయ పోటీల్లో బంగారు పథకం సాధించిన నందిని

అథ్లెట్లో హెప్టాతలాన్ విభాగంలో సత్త చాటిన సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ విద్యార్థిని

వివరాలు 3లో

## నా భర్త మృతిపై అనుమానాలు ఉన్నాయి

వాచ్‌మెన్ రంగన్న భార్య ఫిర్యాదు

కడప,మార్చి6((జై భీమ్ న్యూస్) :):



మాజీ మంత్రి వివేకా హత్య కేసులో కీలక సాక్షిగా ఉన్న వాచ్‌మెన్ రంగన్న (70) మృతిపై అనుమానాలు ఉన్నాయని ఆయన భార్య సుశీలమ్మ ఆరోపించారు. ఈ మేరకు పులివెందుల పోలీసులకు ఆమె ఫిర్యాదు చేశారు. ఉబ్బసం, శ్వాసకోశ వ్యాధులతో కొంతకాలంగా బాధపడుతున్న రంగన్న రెండు వారాల కిందట కిందపడ్డారు. అప్పుడు కాలికి గాయమైంది. అప్పటి నుంచి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ పులివెందులలోని ఇంటి వద్దే ఉంటున్నారు. బుధవారం మధ్యాహ్నం ఊపిరాడటం లేదని తెలపడంతో కుటుంబ సభ్యులు, రక్షణగా ఉన్న కానిస్టేబుల్ కడప రిమ్స్‌కు తరలించారు. అక్కడ సాయంత్రం మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. దీనిపై అనుమానాస్పద మృతి కింద పోలీసులు కేసు నమోదు చేశారు. వివేకా హత్య కేసులో రంగన్న కీలక సాక్షి కావడంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. ఈ కేసుపై విచారణాధికారిగా సీఐ ఉలసయ్యను అధికారులు నియమించారు. ఈ క్రమంలో రంగన్న మృతిపై అనుమానాలు ఉన్నాయంటూ ఆయన భార్య ఫిర్యాదు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాత పెట్టారు

- ఇప్పటికైనా ఇచ్చిన హామీలు నెరవేర్చండి
- ఎమ్మెల్సీల విజయంతో మా బాధ్యత పెరిగింది
- ప్రజా సమస్యలపై ఇక చట్టసభల్లో నిలదీస్తాం
- సిఎం రేవంత్ గాలి మాటలకు సమాధానం చెప్పాలా
- మీడియా సమవేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

6

## బీసీల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది

- ఉద్యమాలు వేరు ప్రభుత్వ పాలన వేరు
- సమస్యల సుడిగుండాన్ని మోస్తూ పాలిస్తూన్న కాంగ్రెస్ ప్రభుత్వం
- అన్ని వర్గాల ప్రజలకు కాలానుకూలంగా సమన్యాయం జరగిస్తున్నం
- ప్రభుత్వ పనితనాన్ని ప్రశ్నించండి కానీ శంకించకండి
- లోపాల సవరణకు ఇంత సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం ఏదైనా ఉందా
- ముఖ్యమంత్రిలను కలవలేని ప్రభుత్వాలను ఎన్నో చూసాం
- నేడు ప్రజల మధ్యలో జీవిస్తూ పాలిస్తున్న సీఎం రేవంత్ రెడ్డిని చూస్తున్నాం
- ఒక్కరి పట్ల ఇందరు లక్ష కడుతున్నారు
- సొంత నాయకులే పొంతన లేకుండా కుంపటి పెడితే ఎలా
- ప్రభుత్వానికి మద్దతిద్దాం మార్పు తెచ్చుకున్నాం

డాక్టర్ బరిగెల శివ

3

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# సంపాదకీయం

## బీమా పాలసీలపై జిఎస్టీ దందా !

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలిదశ ముగిసింది. మలిదశ సమావేశాలు మార్చి పదినుంచి పక్షం రోజులు జరుగనున్నాయి. ఇవే అత్యంత కీలకమైన రోజులు. విపక్షానికి ఇది నిజంగా పరీక్షాకాలం. వారు అనేకానేక సమస్యలను లేవనెత్తడానికి అవకాశం కొనితెచ్చుకోవాలి. గొడవలతో బాయ్‌కాట్లతో సమస్యలు పరిష్కారం కావు. ఇందులో



అత్యంత ప్రధానమైనది జిఎస్టీ అని గుర్తించాలి. జిఎస్టీతో పేద, మధ్య తరగతి ప్రజలు ఎదుర్కొంటున్న బాదుళ్లను చర్చించాలి. ఎందుకంటే అధికార పార్టీ కాబూలీవాలాల లాగా వసూళ్లకు తెగిస్తోంది. పదేళ్లుగా పోరాటం చేస్తే..ఆదాయపు పన్నును 12 లక్షలకు చేర్చినా అందులోనూ మెలికలే పెట్టారు. మధ్యతరగతి ప్రపజలపై తీవ్ర ప్రభావం చూపుతున్న ఆర్థిక అంశాలపై పార్లమెంట్‌లో చర్చించడం లేదు. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ కూడా కేవలం రాజకీయ ప్రయోజనాలు ఆశించి మాత్రమే తమ వాదనలు చేస్తోంది. బిజెపి ఎంపిలు కూడా ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టి పెట్టుకోవడం లేదు. కుక్కిన పేనుల్లా మోడీ ముందు మోకరిల్లుతున్నారు. ఆహా మోడీ..ఓహో మోడీ అంటూ భజనలు చేయడానికే సమయం కేటాయిస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎక్కడా చర్చ చేయడం లేదు. ఎవరైనా చర్చించినా దానిని పట్టించుకోవడం లేదు. అంతెందుకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఎదురుదాడితో విపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు. జిఎస్టీపై గత పార్లమెంట్ సమావేశాల్లో ఆమె చేసిన ఎదురుదాడి ప్రసంగమే ఇందుకు నిదరర్శనం. జీవిత, ఆరోగ్య బీమా పాలసీల ప్రీమియంలపై కేంద్ర ప్రభుత్వ 18 శాతం జిఎస్‌టి విధించడం అత్యంత దుర్మార్గం. ఆపద వచ్చినప్పుడు ప్రజలకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం ఆ కష్టాన్ని సైతం ఖజానాను నింపుకోవడానికి మార్గంగా చూడటం అమానుషం! సొంత పార్టీ నుండే వ్యతిరేకత వ్యక్తమవుతున్నా, సీనియర్ నేతలే ఈ నిర్ణయాన్ని తప్పు పడుతున్నా మోడీ ప్రభుత్వం మాత్రం కష్టకాలంలోనూ ప్రజల మూలుగులను పీల్చి పిప్పి చేయాలనే భావిస్తోంది. అందుకే ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని టాక్స్ టెర్రరిజంగా అభివర్ణిస్తున్నాయి. జిఎస్‌టిలో వివిధ వస్తువులు, సేవలపై సున్నా నుండి గరిష్టంగా 28 శాతం వరకు పన్నులు విధించవచ్చు. ఈ పట్టికలో చివరి నుండి రెండవ స్థానంలో ఉన్న 18 శాతం జిఎస్‌టిని బీమాపై పాలసీలపై విధిస్తున్న కేంద్రం బంగారం పై మూడు శాతం, వజ్రాలపై 0.25 శాతం మాత్రమే పన్ను వసూలు చేస్తుండటం గమనార్హం. కొన్ని సంవత్సరాలుగా బీమా కంపెనీలు రకరకాల కారణాలు చెబుతూ ప్రీమియం మొత్తాలను ఇష్టా రాజ్యంగా పెంచుతున్నాయి. ఈ పెంపును నియంత్రించే ప్రయత్నాన్ని కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు చేయలేదు. రెండు సంవత్సరాల క్రితం 22 సంవత్సరాలున్న ఒక వ్యక్తి ఐదు లక్షల రూపాయల బీమా మొత్తానికి పది వేల రూపాయలు ప్రీమియంగా చెల్లించే పరిస్థితి ఉంటే, గతేడాది ఆ ప్రీమియం 15 వేల రూపాయలకు చేరింది. ఇదే తలకు మించిన భారంగా మారుతుండటంతో అనేక మంది తమ పాలసీలను రద్దు చేసుకుం టున్నారు. ఇప్పుడు 18 శాతం జిఎస్‌టి విధించడంతో కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కూడా దీనిని లేవెనెత్తినా..ఆయనను ఈగలాగా తీసిపారేశారు. ఆయన సూచనలకు విలువనివ్వలేదు. దీంతో పాలసీలపై పడే భారం మరింత పెరుగుతుం దన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అదే జరిగితే, 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడం ఎలా ఉన్నప్పటికీ రోగగ్రస్థ దేశంగా మారే ప్రమాదం ఉంది. ఆరోగ్య పాలసీలను పక్కన పెట్టి ప్రభుత్వం ఇచ్చే ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే ఆరోగ్యశ్రీలపై ఆధారపడాల్సి ఉంటుంది. ఇది కాస్తా కార్పోరేట్ ఆస్పత్రులను ప్రోత్సహించేలా మారుతోంది. నయా ఉదారవాద విధానాలు అమలు చేస్తున్న పాలక వర్గాలు ఒక వ్యూహం ప్రకారం దేశ వ్యాప్తంగా ప్రభుత్వ వైద్య వ్యవస్థను నిర్వీర్యం చేశాయి. వైద్య సేవల కోసం ప్రైవేటు రంగంపై ఆధారపడక తప్పని స్థితిని సామాన్యులకు కల్పించాయి. ప్రైవేటు రంగానికి లాభాల లెక్కలే కీలకం కావడంతో వైద్యం సాధారణ ప్రజలకు అందని ద్రాక్షగా మారింది. ప్రభుత్వ వైద్య రంగాన్ని తిరిగి పట్టాలెక్కిస్తామంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాటలు చెబుతున్నప్పటికీ ఆచరణలో అవి అమలుకు నోచుకోవడం లేదు. ఈ పరిస్థితే వైద్య రంగంలో బీమా ఆవశ్యకతను పెంచాయి. గతేడాది ప్రారంభంలో దేశంలోని నాలుగు రాష్టాల్లో లండన్ స్కూల్ ఆఫ్ హైజిన్ అండ్ ట్రాపికల్ మెడిసిన్ సంస్థ టి.బి రోగులపై ఒక సర్వే నిర్వహించగా 30 నుండి 61 శాతం మంది ఆర్థిక సమస్యల కారణంగా పూర్తి స్థాయిలో చికిత్సను తీసుకోలేకపోయారని తేలింది. వీరికి ఆరోగ్య బీమా ఉండి ఉంటే పరిస్థితి మెరుగ్గా ఉండేదని ఆ సంస్థ పేర్కొంది. ఆరోగ్యశ్రీ వంటి ప్రభుత్వ పథకాలు అనేక రాష్ట్రాల్లో అమలవుతున్నప్పటికీ దేశ వ్యాప్తంగా 2021 గణాంకాల ప్రకారం 40 కోట్ల మంది ఎటువంటి ఆరోగ్య బీమా లేకుండా ఉన్నారు. మరోవైపు ప్రభుత్వ బీమా పథకాలకు నిధుల కొరత వెంటాడుతుండటంతో అనేక రాష్ట్రాల్లో కార్పొరేట్ ఆస్పత్రులు వైద్య సేవలను నిరాకరిస్తున్నాయి. తాజా గణాంకాల ప్రకారం నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ బారిన పడి దేశంలో ఏటా 58 లక్షల మంది మృత్యువాత పడుతున్నారు. మెర్సర్ మార్ష్ బెనిఫిట్స్ (ఎమ్ఎమ్‌బి) హెల్త్ ట్రెండ్స్ నివేదిక ప్రకారం ఆసియా ఖండంలోని మెడికల్ క్లయిమ్‌లలో 55 శాతం క్యాన్సర్, 43 శాతం రక్తప్రసరణ వ్యవస్థ ఆధారిత వ్యాధులు ఉంటున్నాయి. మన దేశంలోనూ దాదాపుగా ఇదే పరిస్థితి నెలకొంది. జీవన శైలిలో మార్పులు, పెరుగుతున్న ఆరోగ్య సంరక్షణ ఖర్చుల కారణంగా ఆరోగ్య బీమా, జీవిత బీమా పాలసీలను కొనుగోలు చేయడం తప్పనిసరి అవసరంగా మారింది. ఒక్క ఆరోగ్య బీమా ప్రీమియంల పైనే ప్రభుత్వానికి గత ఆర్థిక సంవత్సరంలో 8,263 కోట్ల రూపాయలు వసూలైందని ఆనాటి కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి లోక్‌సభలో తెలిపారు. అది చాలదన్నట్లు మరింతగా ప్రజల నుండి వసూళ్లు చేయాలని కేంద్రం భావిస్తోంది. 18 శాతం జిఎస్‌టి విధించడం ద్వారా ఏటా 24 వేల కోట్ల రూపాయలు కేంద్ర బొక్కసానికి చేరుతున్నాయని అంచనా! ప్రజల రక్త మాంసాలతో ఖజానాను నింపాలని చూడటం సబబు కాదు. దుర్మార్గమైన ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరిచుకోవాలి. దీనిపై పోరాటం ఒక్కటే శరణ్యం. లేదా దీనిపై కేంద్రమే ఓ నిర్ణయం తీసుకుని జీవితబీమా, ఆరోగ్య బీమా పాలసీలపై జిఎస్టీ ఎత్తేయాలి. పేద, మధ్య తరగతి ప్రజలు రక్తమాంసాలు వెచ్చించి కడుతున్న పాలసీలపై జిఎస్టీ విధించడం దుర్మార్గం కాక మరోటి కాదని మోడీ ప్రభుత్వం గుర్తించాలి.

# పేదరికం లేని సమాజ నిర్మాణం లక్ష్యం

**పి4 సర్వేకు ప్రభుత్వం నిర్ణయం**
**అట్టడుగున ఉన్న కుటుంబాలను గుర్తించే చర్యలు**
**సర్వేపై కార్యాచరణకు ఆదేశించిన కలెక్టర్**

**విజయవాడ,మార్చి6((జై భీమ్ న్యూస్) :**

పేదరికం లేని సమాజ నిర్మాణం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్‌షిప్ సర్వేకు రూపకల్పన చేయడం జరిగింది.. ఈ నెల 8వ తేదీ నుంచి 18వ తేదీ వరకు గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా సర్వే జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. పేదరికాన్ని దూరం చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికాయుతంగా చేపడుతున్న కార్యక్రమాలకు అదనంగా సామాజికంగా, ఆర్థికంగా పైన ఉన్న కుటుంబాలు సామాజిక బాధ్యతగా అట్టడుగున ఉన్న కుటుంబాలకు మద్దతుగా నిలిచేలా ప్రోత్సహించడం పీ4 విధానం లక్ష్యమని వివరించారు. పేదల అవసరాలను గుర్తించి.. వారి సమగ్రాభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టుల రూపకల్పనకు ఈ సర్వే దోహదం చేస్తుందని.. కుటుంబాలు ప్రస్తుతం అందుకుంటున్న పథకాలపై ఈ సర్వే ఎలాంటి ప్రభావం చూపదని స్పష్టం చేశారు. సర్వే ద్వారా సేకరించిన డేటా ఆధారంగా ఇంటి అవసరాలకు అనుగుణంగా సమర్థవంతమైన ప్రణాళికల రూపకల్పనకు వీలవుతుందన్నారు. ఈ సమాచారాన్ని కుటుంబాలకు వివరించి.. కుటుంబ వివరాలతో పాటు వివిధ సామాజిక, ఆర్థిక పరామితుల కచ్చితమైన సమాచారాన్ని యాప్‌లో పొందుపరచాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కుటుంబాలకు ఏవైనా అపోహలు ఉంటే తొలగించి, సర్వేను పది రోజుల్లో పూర్తిచేయాల్సి ఉంటుందన్నారు. అన్ని సమన్వయ శాఖల సమష్టి భాగస్వామ్యంతో సర్వేను విజయవంతంగా పూర్తిచేసేందుకు క్షేత్రస్థాయి అధికారులు కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. రెండురోజుల పాటు మాస్టర్ ట్రైనర్లుగా ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు తమ పరిధిలోని గ్రామ లేదా వార్డు సచివాలయ సిబ్బందికి సర్వేపై పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. టెక్ మాడ్యూల్‌తో పాటు సర్వే విధానాన్ని క్షుణ్నంగా వివరించాలన్నారు. ఇదిలావుంటే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలోని అన్ని మండలాల్లో, గ్రామాల్లో వేతనదారులకు పని కల్పించడంలోనూ, దినసరి వేతనం రూ. 300 వచ్చేలా చూడటంలోనూ నిర్దేశిరచిన లక్ష్యాలను తప్పనిసరిగా చేరుకోవాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తీరుతెన్నులతో పాటు సగటు రోజువారీ వేతనాలు, గ్రామాల వారీగా వేతనదారుల హాజరు, వారికి అందుతున్న వేతనం తదితరాల్లో పురోగతిని సమీక్షించారు. సగటు వేతనం విషయంలో పరిస్థితి మెరుగుపడిందని.. వీలైనంత ఎక్కువ మందికి పని కల్పించడంలో పురోగతి చూపాలన్నారు. రోజుకు సగటున రూ. 300 పొందే హక్కు వేతనదారులకు ఉందని.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. వీలైనంత ఎక్కువ మందికి పని కల్పించాలని, పథకం కింద చేపట్టేందుకు గ్రామాభివృద్ధి, వ్యక్తిగత, సామాజిక పనులను గుర్తించాలని సూచించారు. వేసవి నేపథ్యంలో ఉదయాన్నే పనులు ప్రారంభమయ్యేలా చూడాలని.. వేతనదారులకు తాగునీరు అందుబాటులో ఉంచేలా చూడాలని ఆదేశించారు. ఉపాధి పనులపై ప్రతివారం జిల్లాస్థాయిలో సమీక్ష చేస్తున్నామని.. ఇదేవిధంగా ఎంపీడీవోలు మండలస్థాయిలో సమావేశాలు నిర్వహించాలని, క్షేత్రస్థాయి సిబ్బందికి దిశానిర్దేశం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. వారికిమజ్జిగను కూడా సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ఇదే క్రమంలో వేసవి కార్యాచరణపై క్షేత్రస్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులు తమ కార్యాలయ సిబ్బందితో పాటు సందర్శకులకు వేసవి కార్యాచరణలో భాగంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. వడదెబ్బ తగిలే పరిస్థితి రాకూడదని స్పష్టం చేశారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని.. ఈ విషయమై ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు ప్రత్యేకంగా దృష్టిసారించాలని ఆదేశించారు. చలివేంద్రాల కార్యకలాపాలను నిరంతరం సమీక్షించాలని, ఒక్క మనుషులకే కాదు.. పశు పక్ష్యాదులకూ తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. బస్టాండ్లు, ఆసుపత్రులు, రహదారుల కూడళ్లు తదితరాల వద్ద తప్పనిసరిగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు ఎండ తీవ్రత కారణంగా వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇప్పటినుంచే గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. వడదెబ్బ చికిత్సలకు సంబంధించి ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు.

## అధికార కాంగ్రెస్‌కు దిమ్మతిరిగే షాక్

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో చతికిలపడ్డ పార్టీ**
**క్షేత్రస్థాయిలో కానరాని సమన్వయం**
**అధికారం దక్కడంతో ప్రజలకు దూరంగా కార్యకలపాలు**

**కరీంనగర్,మార్చి6((జై భీమ్ న్యూస్) :**

రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీకి దిమ్మతిరిగే షాక్ తగిలింది. కాంగ్రెస్ కొత్త వ్యయహారాల ఇన్‌ఛార్జ్ ఇక్కడికి వచ్చిన సమయంలోనే ఎమ్మెల్సీ ఫలితాలు చేదు అనుభవాన్ని చూపాయి. కాంగ్రెస్ కార్యకర్తలు క్షేత్రస్తాయిలో పనిచేయాలని, నటనలు చేయొద్దని హెచ్చరిస్తున్న నేపథ్యంలోనే రెండు ఎమ్మెల్సీలను బిజెపి కైవసం చేసుకుంది. ఇది ఓ రకంగా అధికార కాంగ్రెస్‌కు హెచ్చరిక లాంటిది. ఉత్తర తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా భావించే ఈ ఎన్నికల్లో రెండు స్థానాలను బిజెపి ఎగురేసుకు పోయింది. గ్యాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీలను రెండూ బిజెపి ఖాతాలో పడ్డాయి. ఇది ఓ రకంగా విద్యావంతుల్లో కాంగ్రెస్ పట్ల నిరసనలకు నిదర్శనంగా చూడాలి. ఉద్యోగాల భర్తీపై నిరుద్యోగుల్లో ఉన్న నిసనగా చూడాలి. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంలో బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి, టీచర్ ఎమ్మెల్సీలో మల్క కొమురయ్యలు విజయం సాధించారు. ఉమ్మడి కరీంనగర్–ఆదిలాబాద్–నిజామాబాద్–మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాన్ని ఆరేళ్ల క్రితం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నెగ్గిన కాంగ్రెస్‌కు ఇప్పుడు అధికారంలో ఉన్నా ఎదురుదెబ్బ తగిలింది. సిటింగ్ స్థానం కావడం... రాష్ట్రంలో పార్టీ అధికారంలో ఉన్నందున తప్పనిసరిగా గెలిచి తీరాలని అధిష్ఠానం పీసీసీకి, మంత్రులకు, ఎమ్మెల్యేలకు దిశానిర్దేశర చేసినా చివరికి ఓటమి తప్పలేదు. త్వరలో మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పోస్టుల్లో నియామకాలు, పీసీసీ కార్యవర్గంలో పదవుల పంపకం ఉంటుంది కాబట్టి ఆశావహులు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపును ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని పనిచేస్తారని తొలుత అందరూ భావించారు. కానీ వారు కూడా పెద్దగా క్షేత్రస్థాయిలో తిరగలేదు. అలాగే అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్‌కు వచ్చే మెజార్టీనే ఎమ్మెల్యేల పనితీరుకు గీటురాయిగా పరిగణిస్తామని పార్టీ ముందే అంతర్గతంగా చెప్పినా ఫలితం లేకపోయింది. కాంగ్రెస్‌ను దెబ్బ కొట్టాలని భాజపాకు పరోక్షంగా మద్దతు ఇచ్చేందుకు భారాస లోపాయికారీ ఒప్పందం చేసుకుందని తాము ముందే పలుమార్లు చెప్పినా ఈ వ్యూహాన్ని ఛేదించేందుకు క్షేత్రస్థాయిలో పక్కా ప్రణాళికతో పనిచేయలేదని అధికార పార్టీ నేతలు పేర్కొన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ సొంత జిల్లా నిజామాబాద్‌లో సైతం నేతలు సరిగా పనిచేయలేదు. పైగా ఆయన పీసీసీ పగ్గాలు చేపట్టిన తరవాత నేరుగా జరిగిన తొలి ఎన్నిక ఇది. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, ఉద్యోగాల భర్తీ వంటి అంశాలను పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు ఓటర్ల దగ్గరకు వెళ్లి చెప్పి ఆకట్టుకోలేకపోయారు. ఓటర్లంతా పట్టభద్రులు కావడంతో వారిని ఆకట్టుకోవడానికి ప్రత్యర్థులు సోషల్ మీడియాలో ప్రచారాన్ని ప్రధాన అస్త్రంగా వినియోగించుకుంటే కాంగ్రెస్ నేతలు ఈ విషయంలో పట్టనట్లు వ్యవహరించారనే విమర్శలున్నాయి. అభ్యర్థి ఎంపికలో జాప్యం జరగడం, ముందు నుంచి అనుకున్నవారికి కాకుండా చివరి క్షణంలో మరొకరికి టిక్కెట్ ఇవ్వడం కూడా పార్టీకి నష్టం కలిగించిందన్న విమర్శలు ఉన్నాయి. పోలింగ్‌కు కొద్దిరోజుల ముందు సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా వెళ్లి మూడు చోట్ల సభలు పెట్టినా ఫలితం దక్కలేదు. ప్రధాన ప్రతిపక్ష పార్టీ భారాస ఈ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండటంతో కాంగ్రెస్, భాజపాల మధ్య ద్విముఖ పోరు గురించే ఎక్కువగా చర్చ జరిగింది. కానీ బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ గట్టి పోటీనివ్వడం కాంగ్రెస్‌ను దెబ్బతీసింది. వాస్తవానికి ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్ తనకే వస్తుందని హరికృష్ణ చాలా ముందు నుంచే క్షేత్ర స్థాయిలో పనిచేశారు. చివరిక్షణంలో నరేంద్‌రెడ్డిని తెరపైకి తేవడంతో హరికృష్ణ బీఎస్పీ నుంచి బరిలోకి దిగడం కాంగ్రెస్‌కు ప్రతికూలంగా మారింది. హరికృష్ణకు టికెట్ ఇవ్వాలని కోరిన కొందరు కాంగ్రెస్ నేతలు పార్టీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి విజయానికి కష్టపడి పనిచేయలేదని తెలుస్తోంది. ఉద్యోగులకు, రిటైరైన వారికి బిల్లుల చెల్లింపులు రాష్ట్ర ప్రభుత్వం బాగా ఆలస్యం చేస్తుండటం కూడా విద్యావంతుల్లో అసంతృప్తి ఉన్నట్లు పార్టీ వర్గాలు అంటున్నాయి. ఈ ఎమ్మెల్సీ నియోజకవర్గం 15 జిల్లాలు, 42 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో విస్తరించి ఉంది. ఈ జిల్లాల పరిధిలో కాంగ్రెస్ పార్టీకి ముగ్గురు మంత్రులు, నలుగురు ఇంఛార్జి మంత్రులు, 23 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. పైగా భారాసకు చెందిన కొందరు ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్‌కు మద్దతిచ్చారు. నేరుగా ఎమ్మెల్యేలు లేని అసెంబ్లీ నియోజకవర్గాలకు పార్టీ ఇంఛార్జులను సైతం నియమించింది. ప్రధాన ప్రత్యర్థి భాజపాకు నలుగురు ఎంపీలుండటం, వారిలో ఒకరు కేంద్ర మంత్రి అయినందున గట్టిగా పోరాడతారని, దాన్ని దృష్టిలో పెట్టుకుని ఎక్కడికక్కడ పార్టీ స్థానిక శ్రేణులతో కలసి వ్యూహం రచించాలని సీఎం రేవంత్‌రెడ్డి ముందే సూచించారు. కానీ క్షేత్రస్థాయిలో చాలామంది ఆ మేరకు శ్రద్ధతో పనిచేయలేదు. ఈ ఎన్నికలతో ఓ రకంగా అధికార పార్టీకి హెచ్చరిక లాంటిది. మంత్రులు విమర్శలకే పరిమితం అవుతున్నారు. పనులు జరగడం లేదు. మూసపద్దతిలో పాలన సాగిస్తున్నారు. ఇచ్చిన హామీలు పక్కన పెట్టినా, రోజువారీ కార్యక్రమాలు సజావుగా సాగడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

## నెల్లూరు జిల్లాలో వేడెక్కిన రాజకీయం

**కాకాణజ భూ అక్రమాలపై సిట్ విచారణ**
**గ్రావెల్ తవ్వకాలతో కోట్లు వెనకేసుకున్నట్లు ఆరోపణలు**

**నెల్లూరు,మార్చి6((జై భీమ్ న్యూస్) :):**

వైసీపీ హయాంలో జరిగిన భారీ కుంభకోణం బయటపడింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత జగన్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి, అక్రమాలపై దృష్టి పెట్టింది. బాధితులు కూడా పెద్దఎత్తున ప్రభుత్వానికి ఫిర్యాదులు చేస్తున్నారు.ఇప్పటికే పదిమంది అధికారులతో సిట్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. పర్యవేక్షణాధికారిగా బాపట్ల ఎస్పీ, పరిశోధనాధికారిగా బాపట్ల డీఎస్పీ రెండు రోజులుగా ముమ్మర విచారణ జరుపుతున్నారు. గ్రావెల్ అక్రమాలపై పెద్ద ఎత్తున పోరాటం చేసిన మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. టీడీపీ నేతలపై కాకాణి గోవర్ధన్ రెడ్డి అక్రమ కేసులు పెట్టించారనే ఆరోపణలు ఉన్నాయి. సర్వేపల్లి నియోజకవర్గంలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి భారీ భూదందాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. కాకాణి అక్రమ భాగోతాలు బయటకు వస్తున్నాయి. రూ.230కోట్ల విలువ చేసే పేదల భూములను తన అల్లుడు కంపెనీకి అప్పనంగ దోచిపెట్టినట్లు కాకాణిపై ఆరోపణలు వచ్చాయి. రామదాసుకండ్రిగ ప్రాంతంలో పోర్టు రోడ్డుకు ఆనుకుని ఉన్న భూములను కాజేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనికితోడు స్థానిక ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఒక్కో అవినీతి వ్యవహారాన్ని బయటకు తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. రైతులను బెదిరించి, భయపెట్టి ఎకరా భూమి రూ.15,62,142లు చెల్లించినట్లు కాకాణిపై ఆరోపణలు వచ్చాయి. ఎన్నికల నోటిఫికేషన్‌కు ఒక్కరోజు ముందు కాకణి అల్లుడి డొల్లకంపెనీకి భూములను గత జగన్ ప్రభుత్వం అప్పగించింది. 2024 మార్చి నెల 16న ఎన్నికల నోటిఫికేషన్‌ను ఈసీ ఇచ్చిన విషయం తెలిసిందే. మార్చి నెల 15న భూములు అప్పగిస్తూ ప్రొవిజనల్ అలాట్‌మెంట్‌ను ఏపీఐఐసీ ఆర్డర్ మంజూరు చేసింది. భూముల అప్పగింతకు కాకాణి, వైసీపీ పెద్దలు, ఏపీఐఐసీ ఉన్నతాధికారులు చక్రం తిప్పారు. డొల్ల కంపెనీలో రాత్రికి రాత్రే కాకాణి అల్లుడు మన్నెం గోపాలకృష్ణారెడ్డికి సీఈఓ పదవి అప్పగించారు. కాకాణి భూ కుంభకోణాలపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించడంతో ఇప్పుడు ఒక్కోటి బయటకు వస్తున్నాయి. పెట్టింది. ఈ విషయంపై విచారణ జరిపించి, న్యాయం చేయాలని బాధితులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ వ్యవహారంతో నెల్లూరు జిల్లా రాజకీయం ఒక్కసారిగావేడెక్కింది. వైసీపీ హయాంలో మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత కాకాణి గోవర్ధన్ రెడ్డి ఓ వెలుగు వెలుగొందారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం చట్టపరంగా చర్యలు తీసుకోవడంతో వారెవరికీ నిద్ర కూడా పట్టడం లేదట. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఆయన అనుచరులకు ఇప్పుడు ఫోర్జరీ ఉచ్చు బిగుస్తోంది. జగన్ జమానాలో పెద్ద ఎత్తున గ్రావెల్ దందా. కాకాణి అండతో గ్రావెల్ మాఫియా రెచ్చిపోయిందన్న ఆరోపణలు ఉన్నాయి. సర్వేపల్లి రిజర్వాయర్‌తో సహా చెరువుల్లో పెద్ద ఎత్తున గ్రావెల్ అక్రమ తవ్వకాలు చేపట్టి రూ.వందల కోట్లలో స్వాహా చేశారు. అలాగే ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి సంతకం ఫోర్జరీ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. మాగుంట పేరుతోనూ అక్రమ అనుమతులు తీసుకోవడంతో అప్పట్లోనే కాకాణి అనుచరులపై కేసులు నమోదయ్యాయి.

## ఏలూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

**లారీని ప్రైవేట్ బస్సు ఢీకొన్న ఘటనలె నలుగురు మృతి**

**ఏలూరు,మార్చి6((జై భీమ్ న్యూస్) :**

ఏలూరు జిల్లా చోదిమెళ్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లారీని ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొట్టడంతో నలుగురు మృతిచెందారు. 15 మందికి గాయాలయ్యాయి. ప్రమాదం ధాటికి బస్సు తీవ్రంగా దెబ్బతింది. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ఘటనాస్థలంలో ముగ్గురు మృతిచెందగా.. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ డ్రైవర్ చనిపోయారు. బస్సు హైదరాబాద్ నుంచి కాకినాడ వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. క్షతగాత్రులను ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి పరామర్శించారు. ఆమె ఆస్పత్రికి వెళ్లి బాధితులకు అందుతున్న చికిత్సపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదంపై మంత్రులు కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్, ఎంపీ మహేశ్‌యాదవ్ దిగ్భ్రాం÷–రతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని నాదెండ్ల మనోహర్ చెప్పారు.

# ప్రజా సంక్షేమ నిర్ణయాలకు ప్రభుత్వ ఆమోదం

మొదటి పేజీ తరువాయి

పరిష్కరించడంలో చూపిస్తున్న శ్రద్ధను బట్టి ప్రభుత్వ విశ్వాశ్యత వెలుగులోకి వస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ పట్ల అసెంబ్లీలో ప్రతిపాదించి తీసుకున్న నిర్ణయాన్ని ఆమోదించడమే కాకుండా 30 సంవత్సరాల ఉద్యమ స్ఫూర్తికి ఆయువుపట్టునిచ్చే ఆదర్శవంతమైన అమలును బలపరిచి నిరూపించారన్నారు. అసెంబ్లీ నిర్ణయం తదనంతరం వచ్చినటువంటి పలు అభ్యంతరాలను,సూచనలను, స్వయంగా కుల వర్గీయుల పెద్దలతో విడివిడిగా సమావేశాలు ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా వాళ్ళ వాదనలు వింటూ లిఖితపూర్వకంగా రాసుకున్న అంశాలను కమిటీ పెద్దలకు సిఫారసు చేయడమే కాకుండా ఆయా కుల వర్గాల సంఘాల బాధ్యులను సీఎంకు నివేదించిన అభ్యంతరాల సూచనలను కమిటీ సభ్యులకు తెలియజేయాలని సూచించడంతో వివిధ వర్గాల నుండి వచ్చినటువంటి 71 విజ్ఞప్తులను రెండో విడతగా కమిటీ పరిశీలించడం సమస్య పరిష్కారానికి చట్టబద్ధత రూపంలో వెలువరించబడుతున్న అంశం పరంగా ప్రభుత్వం చిత్తశుద్ధిని కనపరచడమే కాకుండా రానున్న కాలంలో ఎస్సీ వర్గీకరణ పట్ల ఏ విధమైన సాంకేతిక అభ్యంతరాలు గాని న్యాయపరమైన సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం పలు జాగ్రత్తలను తీసుకున్న విధానం అత్యంత విలువైనదన్నారు. నిమ్న జాతీయుల ఔన్నత్యం కోసం ప్రభుత్వం పడుతున్న ఆరాటం సమస్య పరిష్కారం పట్ల శక్తి వంచన లేని పోరాటమన్నారు. ఫిబ్రవరి 3న డాక్టర్ జస్టిన్ షమీం అక్తార్ కమిషన్ మొదటి నివేదికలో చేసిన సిఫారసులను ఇలాంటి మార్పులు లేకుండా యధావిదంగా ధ్రువీకరించబడిందన్నారు. ప్రభుత్వం తీసుకున్న పలు నిర్ణయాల పట్ల ఎక్కువ శాతం పేద ప్రజలకు మేలు జరిగే విధానపరమైన అంశాలు కలవన్నారు. గ్రామస్థాయిలో గ్రామ పాలన అధికారులను ఏర్పాటు చేయడం గ్రామీణ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఉపయోగంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం ఎంచుకుంటున్న పనితనం మార్గాలను పక్కాగా అమలుపరుస్తుండడం తెలంగాణ అశేష ప్రజానీకానికి మేలుకరంగా ఉండబోతుందన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి నిర్ణయాన్ని పకడ్బందీగా అమలుపరుస్తూ ప్రజలకు జవాబుదారితనాన్ని చూపిస్తున్నప్పుడు ప్రభుత్వ అధికారులు కూడా ప్రభుత్వ ఆమోద నిర్ణయాలను ప్రజలకు చేరువయ్యే విధంగా తగు సానుకూల చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ పనితీరుపట్ల ప్రజలకు స్పష్టత తీసుకురావడంలో మీడియా పాత్ర ఔనత్యాన్ని, నిజాయితీని ప్రదర్శించాల్సిన అవసరం చాలా ఉందన్నారు. ఒకవైపు ప్రభుత్వం కష్టపడి పని చేస్తుంటే ప్రతిపక్షాలు ప్రభుత్వం తీసుకుంటున్న సేవ నిర్ణయాలను విమర్శలకు వాడుకుంటున్నారన్నారు. ఎస్సీ వర్గీకరణలో చట్టబద్ధత లోపు సందిగ్ధంగా ఉన్న విజ్ఞప్తులను కలుపుకొని చట్టబద్ధతకు తీసుకురావడం అనేది ప్రభుత్వం గొప్పతనమన్నారు.జాతీయస్థాలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఎస్సీ వర్గీకరణకు ప్రత్యేకమైన ప్రతిష్ట కలదన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఎస్సీ వర్గీకరణ అనే ఉద్యమం స్థాపించబడిందని అట్టి ఉద్యమం జాతీయస్థాయిలో ఉద్భవించి దేశవ్యాప్తంగా ఎస్సీ వర్గీకరణ అమలుకు ఆదర్శవంతమైన ఉద్యమ బీజాలు వేసిందన్నారు. ఎస్సీ వర్గీకరణలో పోరాటాలు ఉక్కెత్తయితే ప్రాణ త్యాగాలు మరొక ఎత్తుగా భావించాల్సి ఉందన్నారు.

వర్గీకరణ అమలుపట్ల సవరించబడుతున్న అంశాలతో ఎస్సీ వర్గీయులకు సమిష్టిగా న్యాయం జరిగే ఆస్కారం ఉందన్నారు. ప్రజల మనోభావాలకు అనుగుణంగా ప్రభుత్వ క్యాబినెట్ నిర్ణయాలను ఆమోదించడం కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పతనం అన్నారు.

**క్యాబినెట్లో ఆమోదించిన కీలక అంశాలు..**

ఎస్సీ కులాల వర్గీకరణ ముసాయిదా బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

ఎస్సీ కులాల వర్గీకరణ పై డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ మార్చి 2 వ తేదీన తమ రెండో నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది.

ఫిబ్రవరి 3వ తేదీన కమిషన్ ఇచ్చిన మొదటి నివేదికలో చేసిన సిఫారసులను ఎలాంటి మార్పులు చేర్పులు లేకుండా యధాతధంగా ధ్రువీకరించింది.

వివిధ వర్గాల నుంచి వచ్చిన 71 విజ్ఞప్తులను రెండో విడతలో కమిషన్ పరిశీలించింది.

కమిషన్ ఇచ్చిన నివేదిక లోని అంశాలపై కేబినెట్ లో చర్చ జరిగింది.

న్యాయ పరమైన చిక్కులు లేకుండా న్యాయ నిపుణుల సలహాలతో బిల్లు ముసాయిదా కు తుది మెరుగులు దిద్దాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

బీసీల రిజర్వేషన్లను 42 శాతం పెంచే ముసాయిదా బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించేలా ఒక బిల్లు ముసాయిదా.

విద్యా సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో కూడా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రెండో బిల్లు ముసాయిదా తయారు చేసిన అధికారులు.

వేర్వేరుగా ఈ రెండు బిల్లులను అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని రాష్ట్ర మంత్రివర్గం తీర్మానం చేసింది.

2017లో అసెంబ్లీ ఆమోదించిన రిజర్వేషన్ల పాత బిల్లును వెనక్కి తీసుకోవాలని నిర్ణయం.

ఫ్యూచర్ సిటీ డెవెలప్మెంట్ అథారిటీ (ఎఫ్ సిడిఎ) ఏర్పాటు కు నిర్ణయం.

7 మండలాలు, 56 గ్రామాలతో ఎఫ్ సీడీఏ ఏర్పాటుకు కేబినేట్ ఆమోదం

నాగార్జునసాగర్ హైవే నుంచి శ్రీశైలం హైవే మధ్యన ఉన్న దాదాపు 30 వేల ఎకరాల విస్తీర్ణంలో ఫ్యూచర్ సిటీ ని అభివృద్ధి చేసేందుకు ఈ నిర్ణయం.

36 గ్రామాలను హెచ్ఎండిఏ పరిధి నుంచి తొలగించి ఎఫ్ సిడిఎకు అప్పగిస్తారు.

ఫ్యూచర్ సిటీ డెవెలప్మెంట్ అథారిటీకి రెగ్యులర్, అవుట్ సోర్సింగ్ కలిపి 90 పోస్టులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

హెచ్ఎండిఏ పరిధిని రీజినల్ రింగ్ రోడ్డు వరకు విస్తరించాలనే ప్రతిపాదన ను కేబినెట్ ఆమోదించింది.

మొత్తం 11 జిల్లాలు, 104 మండలాలు, 1355 గ్రామాలతో హెచ్ఎండిఏ పరిధి పెరుగనుంది.

ఈ విస్తరణతో కొత్తగా 332 రెవెన్యూ గ్రామాలు హెచ్ఎండిఏ పరిధిలో కలుస్తాయి.

ఇందిరా మహిళా శక్తి మిషన్ 2025 పాలసీ కి ఆమోదం తెలిపిన కేబినెట్.

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యానికి అనుగుణంగా కొత్త పాలసీ రూప కల్పన చేసిన ప్రభుత్వం.

గ్రామీణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాలు సెర్పఅధ్వర్యంలో, పట్టణ ప్రాంతాల్లో మెప్మా అధ్వర్యంలో తమ కార్యకలాపాలు చేపడుతున్నాయి.

ఇకపై రాష్ట్రంలోని అన్ని మహిళా శక్తి సంఘాలను ఒకే గొడుగు కిందకు తీసుకు రానున్నారు.

ఇందిరా మహిళా శక్తి సంఘాల్లోని సభ్యుల రిటైర్మెంట్ వయస్సును 60 ఏండ్ల నుంచి 65 ఏళ్లకు పెంచి.. గ్రూప్ ల్లో చేరే కనీస వయస్సును 18 ఏళ్ల నుంచి 15 ఏళ్ల కు తగ్గించారు.

టీటీడీ బోర్డు తరహాలో యాదగిరిగుట్ట లక్ష్మినరసింహ స్వామి ఆలయ బోర్డు ఏర్పాటుకు నిర్ణయం.

అందుకు వీలుగా తెలంగాణ చారిటబుల్ అండ్ హిందూ రిలీజియస్ ఇన్స్టిట్యూషన్స్ అండ్ ఎండోమెంట్ యాక్ట్ -1987 కు సవరణలు.

తెలంగాణ టూరిజం పాలసీ 2025-2030 కి మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

రాష్ట్రవ్యాప్తంగా గుర్తించిన 27 స్పెషల్ టూరిజం ఏరియాలను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని నిర్ణయం

రాబోయే 5 ఏళ్లలో రూ.15 వేల కోట్ల పెట్టుబడులు, 3 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో కొత్త పాలసీకి రూపకల్పన.

మే నెలలో జరిగే మిస్ వరల్డ్ 2025 పోటీలకు హైదరాబాద్ లో ఆతిథ్యం ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

దాదాపు 140 దేశాలు పాలుపంచుకునే ఈ వేడుకలను తెలంగాణ కు ప్రపంచంలో పేరు తెచ్చేలా నిర్వహించాలని నిర్ణయం.

10954 గ్రామ పరిపాలన అధికారుల (జీపీఓ గ్రామ పాలన ఆఫీసర్) నియామకానికి ఆమోదం తెలిపిన మంత్రి వర్గం.

ఒక్కో రెవెన్యూ గ్రామానికి ఒక జీపీవో నియమించాలని నిర్ణయం.

గతంలో వీఆర్వో, వీఆర్ఏలుగా పని చేసిన వారికి అవకాశం ఇవ్వాలని నిర్ణయం.

గంధమల్ల రిజర్వాయర్ కెపాసిటీని 4.28 టీఎంసీల నుంచి 1.41 టీఎంసీల కు తగ్గించాలని నిర్ణయం.

శంషాబాద్ మండలం పెద్ద గోల్కొండ సమీపంలో రాయికుంట గ్రామంలో 5.15 ఎకరాల భూమిని 100 పడకల ఈఎస్ఐ (ఈఎస్ఐ) ఆసుపత్రి నిర్మాణానికి కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

పారాలింపిక్స్ 2024 కాంస్య పతక విజేత దీప్తి జీవాంజీకి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చేందుకు మంత్రివర్గం ఆమోదించింది.

కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త మండలాల్లో 361 పోస్టులకు ప్రభుత్వ ఆమోదం.

తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్ స్టిట్యూట్ సొసైటీ పరిధిలో 330 రెగ్యులర్ పోస్టులకు, 165 అవుట్ సోర్సింగ్ .. మొత్తం 495 పోస్టులకు ఆమోదం.

# బీసీల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది

ఉద్యమాలు వేరు ప్రభుత్వ పాలన వేరు
సమస్యల సుడిగుండాన్ని మోస్తూ పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
అన్ని వర్గాల ప్రజలకు కాలానుకూలంగా సమన్యాయం జరగిస్తున్నం
ప్రభుత్వ పనితనాన్ని ప్రశ్నించండి కానీ శంకించకండి
లోపాల సవరణకు ఇంత సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం ఏదైనా ఉందా
ముఖ్యమంత్రిలను కలవలేని ప్రభుత్వాలను ఎన్నో చూసాం
నేడు ప్రజల మధ్యలో జీవిస్తూ పాలిస్తున్న సీఎం రేవంత్ రెడ్డిని చూస్తున్నాం
ఒక్కరి పట్ల ఇందరు లక్ష కడుతున్నారు
సొంత నాయకులే పొంతన లేకుండా కుంపటి పెడితే ఎలా
ప్రభుత్వానికి మద్దతిద్దాం మార్పు తెచ్చుకున్నాం
డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-

తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అమలుపట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కనపరుస్తున్న చిత్తశుద్ధి అమోఘమైనదని డాక్టర్ బరిగెల శివ అభినందించారు. 2017 లో 37 శాతానికి కుదిరించబడిన బీసీ రిజర్వేషన్ అమలను వెనక్కి తీసుకొని సవరిస్తూ 42 శాతానికి పెంచడం అత్యంత కీలక నిర్ణయం అన్నారు. కొట్లాడి తెచ్చుకుంటున్న కుల వర్గీకరణ, బిసి రిజర్వేషన్ అమలుపట్ల ప్రభుత్వ పరిధిలో ఇచ్చిన హామీని నెరవేర్చాలంటే ప్రభుత్వానికి అనుకున్నంత నిధులు తప్పకుండా అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ ఉద్యమకారులమంటూ రాష్ట్ర పరిధిలో పోరాటాలే చేస్తున్నారు తప్ప కేంద్రంపై పోరాటం చేసి తిరుగుబాటు చేసి నిధులు తీసుకురావడంలో పూర్తిగా విఫలమవుతున్నారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రభుత్వానికి కావలసిన నిధులు సకాలంలో అందించబడినట్లైతే రిజర్వేషన్ల అమలుపట్ల ప్రభుత్వం అత్యంత నిజాయితీని నమ్మకాన్ని ప్రదర్శించగలరని ఆశాభావం వ్యక్తపరిచారు. ఐదు శాతం పైపెచ్చు బిసి రిజర్వేషన్ పెంచడం అనేది సుమారుగా 20 లక్షల మంది బీసీలకు ఉపయోగకరంగా మారబోతుందన్నారు. ప్రభుత్వాన్ని విమర్శలు చేయడం చాలా సులభంగా మారిపోయింది అంటూ అదే స్థాయిలో ప్రభుత్వాన్ని అర్థం చేసుకునే స్థాయిని నాయకులు ప్రదర్శించడం లేదన్నారు. అవకాశం వస్తే నిందలు వేయడమే తప్ప ప్రభుత్వ పాలనకు సంబంధించి రాష్ట్రంలో ఉన్నటువంటి నిధుల కొరతను సరిపోల్చుకుంటూ సమస్య పరిష్కారం మార్గాలను అంచనా వేయడంలో ఉద్యమకారులు పూర్తిగా విఫలమవుతున్నారు అన్నారు. 33 1/2 లక్షల జనాభా గలిగిన ఎస్సీ మాదిగ జాతికి మూడు శాతం రిజర్వేషన్ ఫలాలు తక్కువగా వచ్చినప్పటికీ సామరస్య పరంగా సానుకూల విధంగా, సామరస్యపూర్వకంగా ప్రభుత్వానికి విన్నవించారే తప్ప ప్రభుత్వాన్ని నిందిస్తూ, అవమాన పరుస్తూ ఉద్యమాలు తలపెట్టలేదన్న సంగతిని అందరం గుర్తుంచుకోవాలన్నారు. మేధావిద్యమకారులు సమాజాన్ని ప్రభావితం చేయగలిగిన వాళ్ళు ప్రభుత్వాలను ప్రశ్నించడంలో ఉన్న శ్రద్ధ అర్థం చేసుకోవడంలో కనపరచడం లేదన్నారు. బీసీ కులగనన ఆధారాల లెక్కల ప్రకారం 37 శాతాన్ని 42 శాతానికి పెంచుతూ క్యాబినెట్లో ఆమోదం తెలపడం బీసీ వర్గీయులు అంగీకరిస్తారా ఐదు శాతం పెంచిన పైపెచ్చు రిజర్వేషన్ను అంగీకరించకుండా తిరిగి మరలా తిరుగుబాటును ప్రదర్శిస్తారా వేచి చూడాలన్నారు. సచివాలయంలో కేబినెట్ సమావేశం అనంతరం మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్,రవాణా బీసీ సంక్షేమ శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు సంబంధించి జరిపిన కుల సర్వే బలహీన వర్గాల మేదావులు ,కుల సంఘాల నేతల సమావేశం సంప్రదింపుల తరువాత మిస్ అయిన వారికి మరోసారి అవకాశం ఇవ్వడం జరిగింది. రాబోయే శాసన సభ సమావేశాల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు పెంచాలనే ముసాయిదా చట్టానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజకీయ, విద్య ఉద్యోగ అవకాశాల్లో 42 శాతం బీసీ లకు రిజర్వేషన్లు ఉండాలని వేరు వేరు బిల్లులు పెట్టాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. గతంలో 2017 లో 37 శాతానికి తీసుకున్న నిర్ణయం బిల్లు వెనక్కి తీసుకోవాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది.. బలహీన వర్గాలకు సంబంధించి ప్రభుత్వం చెప్పినట్టు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఫిబ్రవరి 4 2024 న ఆమోదించి అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టినప్పటి నుండి ఫిబ్రవరి 4 2025 వరకు చట్టని తీసుకొచ్చి నిర్ణయం నుండి నివేదిక వరకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తుంది.. అందరూ సహకరించాలని ప్రత్యేకిస్తూ కోరినారు.



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

## 38వ జాతీయ పోటీల్లో బంగారు పథకం సాధించిన నందిని

అథ్లెట్‌లో హెప్టాతలాన్ విభాగంలో సత్త చాటిన సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ విద్యార్థిని

హైదరాబాద్(జై భీమ్ న్యూస్) :

గత నెల ఫిబ్రవరి 8 వ తేదీ నుండి 12 వ తేదీవరకు ఉత్తరాఖండ్ రాష్టంలోని డెహ్రాడూన్ లో నిర్వహించిన 38 వ జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో తెలంగాణ రాష్టానికి చెందిన సంగారెడ్డి జిల్లా బుదేరా సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ కోర్సులో ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థిని అగసారా నందిని బంగారు పథకం సాధించింది. ఈ జాతీయ క్రీడలలో 38 జట్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న దాదాపు 10,000 మంది అథ్లెట్లు, అధికారులు పాల్గొన్నారు. హరిద్వార్, నైనిటాల్, హల్ద్వానీ, రుద్రపూర్, శివపురి, న్యూ టెహ్రీ అనే ఆరు నగరాల్లో పోటీలు జరిగాయి. అథ్లెటిక్స్, షూటింగ్, రెజ్లింగ్, స్విమ్మింగ్, హాకీ, బాక్సింగ్, బ్యాడ్మింటన్, వెయిట్ లిఫ్టింగ్, ఫుట్‌బాల్, టెన్నిస్, టేబుల్ టెన్నిస్ వంటి ఒలింపిక్ క్రీడలను కుడా నిర్వహించారు. భారతదేశంలోని అన్ని రాష్టాలనుండి క్రీడా కారులు ఈ పోటీల్లో పోటీపడగా కేవలం 10 మందికి మాత్రమే ఫైనల్ లో పోటీ పడేందుకు అర్హత సాధించారు. ఇక ఫైనల్ పోటీల్లో అగసారా నందిని బంగారు పథకాన్నికైవసం చేసుకొంది .అథ్లెట్ లో హెప్టాతలాన్ విభాగంలో నందిని తన సత్త చాటింది. హెప్టాతలాన్ లో మొత్తం ఏడూ రకాలైన ఈవెంట్స్ ఉంటాయి.

1 . 100 మీటర్ల హర్డిల్స్
2 . హై జంప్
3 . షార్ట్ ఫుట్
4 . 200 మీటర్స్
5 . జావెలిన్ త్రో
6 . లాంగ్ జంప్ 7. 800 మీటర్స్

ఇలా పైన పేర్కొన్న అన్ని ఏడూ ఈవెంట్స్‌లో పూర్తిగా పైచేయి సాధిస్తేనే క్వాలిఫై అవుతారు. ఇలా మొత్తం ఏడు ఈవెంట్స్‌లో నందిని తన సత్తా చాటి మొదటి స్థానంలో నిలవడంతో గోల్డ్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా TGSWREIS కార్యదర్శి డా. విఎస్ అలగు వర్షిణి ఐఏఎస్ మాట్లాడుతూ.గురుకులాల విద్యార్థులు కేవలం చదువు మాత్రమే కాకుండా,క్రీడల్లో కూడా తమ ప్రతిభను ప్రదర్శించి,విజయం సాధించవచ్చు అని స్పష్టమైన సందేశం అందిస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు.క్రీడలు, విద్యతో పాటు,శరీర ప్రేరణను, నైపుణ్యాలను,సహనాన్ని పెంచేందుకు ఎంతో దోహదపడతాయని అన్నారు. సాంఘిక సంక్షేమ గురుకులాలను మరింత తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి విశేషంగా కృషి చేస్తున్నారని,యువతను క్రీడలో పాల్గొనేందుకు ఎంతో ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. క్రేడాకారులకు కావాల్సిన తర్ఫీదు ఇచ్చేందుకు కోచ్ లను వారికీ కావాల్సిన వసతులను కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అలగు వర్షిణి చెప్పారు. గోల్డ్ మెడల్ అందుకోవడం పట్ల క్రీడాకారిణి ఆగసారా నందిని సంతోషం వ్యక్తం చేసారు.ఈ పోటీల్లో పాల్గొనేందుకు అన్నిరకాలుగా సహకరించిన గురుకుల కార్యదర్శి డా. విఎస్. డా. విఎస్ అలగు వర్షిణి మేడం గారికి కృతజ్ఞతలు.అలాగే మా కళాశాల ప్రిన్సిపాల్ ,అధ్యాపకులతో పాటు కోచ్ నాకు ప్రోత్సహించి ఈ,ఈవెంట్స్ లో పాల్గొనేలా కృషి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## తాగునీటిని ఇతర అవసరాలకు వాడితే జరిమానా



సిద్దిపేట,మార్చి6((జై భీమ్ న్యూస్) :):

వాటర్‌బోర్డు సరఫరా చేసే తాగునీటిని ఇతర అవసరాలకు వినియోగించిన వ్యక్తికి అధికారులు జరిమానా విధించిన ఘటన జూబ్లీహిల్స్‌లో బుధవారం చోటుచేసుకుంది. వాటర్‌బోర్డు ఎండీ అశోక్ రెడ్డి పంజాగుట్ట నుంచి జూబ్లీహిల్స్ ప్రధాన రహదారిపై వెళ్తుండగా రోడ్డు నంబర్ 78లో నీరు లీకేజీ అవుతున్నట్లు గమనించాడు. స్థానిక జీఎం హరి శంకర్‌ను పరిశీలించాలని ఆదేశించారు. దీంతో ఆయన మేనేజర్‌తో కలిసి అక్కడికి వెళ్లి చూడగా ఓ వ్యక్తి వాటర్‌బోరు సరఫరా చేసే నీటితో బైక్‌ను కడుగుతున్నాడు. ఈ విషయాన్ని ఎండీకి వివరించగా ఆగ్రహం వ్యక్తం చేశారు. అతడికి నోటీసు అందించి రూ.వెయ్యి జరిమానా విధించారు. తాగునీటి కోసం ఉద్దేశించిన రక్షిత నీటిని వాహనాలను శుభ్రం చేయడానికి, గార్డెనింగ్, ఇళ్ల పరిసరాలను కడగడానికి వినియోగిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## అమెరికా పరిణామాలతో ఆందోళన

**హైదరాబాద్ :** ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయ్యాక భారతీయులకు రక్షణ లేకుండా పోయిందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. అమెరికాలో తాజా పరిస్థితిపై ఆయన మీడియాతో మాట్లాడారు. 'మోడీ వివిధ దేశాల అధినేతలతో సమావేశాలకే పరిమితం అవుతున్నారు.. ప్రపంచంలో అత్యంత శక్తి వంతమైన దేశంగా ఉన్న అమెరికా బెదిరింపులకు దిగడం సరికాదు.. ఇతర దేశాల సంపదను కొల్ల గొట్టేందుకు అమెరికా ప్రయత్నం చేస్తుంది.. ఎలాన్ మాస్క్ తో డిబేట్ సందర్భంగా వీధి రౌడీ లాగ ట్రంప్ ప్రవర్తన ఉంది.. ప్రపంచ వ్యాప్తంగా ట్రంప్ కు వస్తున్న వ్యతిరేతను భారత్ తరుపున మోడీ ఉపయోగించుకోవాలి.. లేదంటే వంద కోట్ల భారతియుల ప్రయోజనాలను అమెరికా కు తాకట్లు పెట్టినట్లు అవుతుందని నారాయణ అన్నారు. ప్రపంచ పెట్టుబడి దారులంతా ఏకం అయ్యే ప్రమాదం ఉంది.. దీనిమీద చంద్రబాబు నాయుడు సమాధానం చెప్పి..మోడీతో ట్రంప్ కు చెప్పించే బాధ్యత చంద్రబాబు తీసుకోవాలని నారాయణ వ్యాఖ్యానించారు. అమెరికాలో అక్రమంగా ఉంటున్న భారతీయులను అక్కడి ప్రభుత్వం వెనక్కి పంపిస్తోంది. ఇప్పటికే మిలిటరీ విమానంలో వందలాది మంది భారతీయులకు తిరిగి పంపించింది. ఈ అంశంపై ఇప్పటికే ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వంపై మండిపడుతున్నాయి. భారత విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ.. ఈ అంశంపై స్పందించారు. అక్రమ మార్గాల ద్వారా దేశంలోకి ప్రవేశించిన వారిని తొలుత అమెరికా తిప్పి పంపిందన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem
సామాన్యుడి ఆయుధంగా

# బిజెపి ధన బలంతో గెలిచింది

**కాంగ్రెస్ అభ్యర్థుల ఆలస్యం, అనైక్యతే కొంప ముంచింది**
**సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం**




**కరీంనగర్ జిల్లా జై భీమ్ న్యూస్**

ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్ నిజాంబాద్, మెదక్ పట్ట బద్రుల ఎన్నికల్లో, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ధన బలంతో గెలిచిందని, అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఉపాధ్యాయ ఎన్నికల్లో ఉపాధ్యాయ ఎన్నికల్లో ఓటుకు 5వేల రూపాయల చొప్పున, పట్టభద్రుల ఎన్నికల్లో మూడు వేల రూపాయల చొప్పున పంచి దొడ్డి దారిన గెలిచిందని సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఎంపిక చేయడంలో ప్రస్తుతం ప్రకటించిందని,7 గురు మంత్రులు, 24 మంది ఎమ్మెల్యేలు, ఉండి కూడా ఐక్యంగా పనిచేయక పోవడం, గ్రూపు రాజకీయాలు చేసి తాను చదువుకున్న గోతిలో ఆమె పడిందని ఎద్దేవా చేశారు. వామపక్షాల మద్దతుతో ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపుకు తీవ్రంగా ప్రయత్నం చేశాడని, గెలుపు అంచల దాక వెళ్లి కాంగ్రెస్ ఓట్లు చీలడం, కరీంనగర్ పట్టణానికి చెందిన వివిధ సామాజిక వర్గాలకు చెందిన మరో ముగ్గురు కీలక నేతలు పోటీ చేయడం మూలంగా, బిఆర్ఎస్ పార్టీ ప్రసన్న హరికృష్ణకు ఓట్లు బదలాయించడం,కాంగ్రెస్ లోని ఒక హరికృష్ణకు సహకరించడం మూలంగా ఓట్లు చీలిపోయి ఓటమిపాలు అయ్యారని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి విద్యావేత్తగా, విద్యాసంస్థల అధిపతిగా పలువురికి సుపరిచితుడు అయినప్పటికీ కాంగ్రెస్ లోని నాయకత్వం ఐక్యంగా పనిచేయకపోవడం మూలంగానే ఓటమి చెందారని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ గ్రూపు రాజకీయాలు మానివేసి మతోన్మాద బిజెపి బలపడకుండా ఐక్యంగా పనిచేయాలన, బిజెపి గెలవడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని దాన్ని అడ్డుకట్ట వేయడానికి అభ్యుదయవాదులు వామపక్ష వాదులు లౌకిక పార్టీలు ఏకమై బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు.

# మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

**జిల్లా కలెక్టర్ డా సత్యశారద**

**హన్మకొండ జిల్లా (కేయూ) జై భీమ్ న్యూస్**

మహిళలు నిర్వహణ పదవుల్లో సమర్థవంతంగా రాణించగలుగుతారని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో మార్చి 6న ఉదయం మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. భిక్షాలు అధ్యక్షతన నిర్వహించిన ముందస్తు మహిళా దినోత్సవ సంబరాలలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కేయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, ముఖ్య అతిదిగా విచ్చేసి ప్రసంగించారు. విశ్వవిద్యాలయ మహిళా అధ్యాపకులు అడ్మినిస్ట్రేషన్‌లో ఉన్నారని, మహిళలకు ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. మహిళా అన్ని రంగాలలో రాణించాలని, మహిళా సాధికారత విద్య ద్వారానే సాధ్యం అన్నారు. విశిష్ట అతిదిగా విచేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మహిళలు మల్టీ టాస్కర్స్ అన్నారు, మహిళలు ధైర్యంగా, డైనమిక్ గా ఉండాలి అన్నారు, విజయానికి షార్ట్ కట్స్ లేవు అన్నారు, తెలివితేటల జాగ్రత్తగా వాడుకోవాలి అన్నారు, విజయ పధాన్ని ఎంజాయ్ చేయాలని అన్నారు, తల్లితండ్రులను మరువవద్దని అన్నారు, ప్రపంచాన్ని శాసించే స్థాయి కి భారతీయ యువత ఉందని అన్నారు, భారతీయ సంప్రదాయాలను, కట్టు బాట్లను గౌరవించాలి అన్నారు. విజయం ఒక మానసిక స్థితి అన్నారు. గౌరవ అతిధిగా విచేసిన పాలక మండలి సభ్యులు డాక్టర్ బి. రమ మాట్లాడుతూ మహిళల్లో మానసిక స్థిరత్వం ముఖ్యం అన్నారు, టెక్నాలజీ అబివృద్ధి క్రమంలో చాల జాగ్రత్త వ్యవహరించాలి అన్నారు. విశ్రాంత తెలుగు విభాగ ఆచార్యులు ఆచార్య కాత్యాయనీ విద్మహే మాట్లాడుతూ శ్రామిక వర్గాల పోరాట పలితమే మహిళా దినోత్సవం అన్నారు, సంఘటితంగా స్త్రీ వాద హక్కులను పరిరక్షించుకోవాలి అన్నారు, మహిళలు ప్రశ్నించేతత్వం పెంచుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ టి. స్వప్న కన్వీనర్ గా వ్యవహరించారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.







# 65వ డివిజన్ ఎల్లాపూర్‌లో గల సర్వే నంబర్ 246లో గల భూ అక్రమలపై చర్యలు తీసుకోవాలి

**ఎల్లాపూర్ గ్రామ ప్రజలు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

గ్రేటర్ వరంగల్ మున్సిపాల్ కార్పొరేషన్ 65వ డివిజన్ ఎల్లాపూర్ లో అనగా సర్వే నంబర్ 316లో గల అంగడి 4ఎకరాల 15 గుంటలో చదనం చేసి ప్రైవేట్ సర్వేరుతో అంగడి భూమిలో ప్లాట్లు చేయుచుండగా విషయాన్ని వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజ్ పోలీస్ డిపార్ట్మెంట్ ద్వారా ఎన్నోసార్లు ఆపించగలిగారు అదే సమయంలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు ప్రభుత్వ కార్యాలయాలకు ఇట్టి భూములు కాపాడాలని అధికారులతో పాటు ప్రజలకు ఈ స్థలాలను కాపాడాలని తెలియజేశారు. సర్వేనెంబర్ 246లో గల 12 ఎకరాల 13 గుంటల (చేపల ఉత్పత్తి కేంద్రంలో గల కలగిరి బంగళ, గోదాం) వీటికి సంబంధించిన బిల్డింగ్ లు భూ అక్రమణ దారులైన పహానిలలో గ్రామపంచాయతీ చేపల ఫారం అని రికార్డుల్లో ఉండగా ఫహాణి సంబంధించిన శిలాఫలకాన్ని ఎలాంటి దస్తావేజులు లేకుండా ఉన్నటువంటి భూ కబ్జాదారులు ఈ భవనాలను (కూల్చివేసి) నేలమట్టం చేసారు. గ్రామ ప్రజలు ఇంత పెద్ద భవనాలను కూల్చిన వీరిపై వీరిని ప్రోత్సహించిన వారిపై కూడా కేసు నమోదు చేయాలని ప్రజలు ముక్తకంఠంతో విన్నవిస్తున్నారు. అదే సమయంలో మున్సిపల్ అధికారులు కలెక్టర్ ఈ భూములు కబ్జా కాకుండా చూడాలని ఆయా శాఖలకు తెలియజేసిన అధికారులకు ఉత్తర్వులు లేఖలను పట్టించుకోకుండా నాలా పర్మిషన్ ఎలా ఇచ్చారనేదే ప్రశ్న కాగా ఇట్టి పర్మిషన్ను వెంటనే రద్దు చేసి అట్టి ప్రభుత్వ స్థలాలకు ప్రభుత్వ స్థలంగా బోర్డులు ఏర్పాటు చేయాలని 1973వ సంవత్సరంలో సుబ్రహ్మణ్యం కేంద్ర మంత్రివర్యులుగా ఉన్నటువంటి ఇట్టి చేపల కేంద్రాన్ని ప్రారంభించారు. ఇట్టి విషయాలను చాలాసార్లు అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. అయినా పట్టించుకోని అధికారులు అక్రమార్కులపై ఎలాంటి చర్యలు లేవని హనుమకొండ జిల్లా ఆర్డీఓ రాథోడ్ రమేష్ కు ఇట్టి విషయాలపై ఎమ్మెల్యే నాగరాజుకి తెలియజేశామని ఆర్డీఓకు వివరించడం జరిగింది. వారిపై చర్యలు తీసుకోవాలని. ప్రభుత్వ భూములను రక్షించాలి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోత లింగారెడ్డి, నేదునూరి సునీల్, రేణుకుంట్ల దుర్గాప్రసాద్, మాదిగ దోమల శ్రీనివాస్, ఎర్ర నాగరాజు, భాషబోయిన కుమార్ యాదవ్, గోపన బోయిన రవీందర్, వాల్మీకి, ఎండి షేక్. బాబ్, వెలిసోజు బుచ్చి రాములు, మధ్యల తిరుపతి పాల్గొన్నారు.




# కార్యశాలల ద్వార మరింత సబ్జెక్టులో మరింత పట్టు

**కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కార్యశాలల ద్వార మరింత సబ్జెక్టులో మరింత పట్టు అని కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం అన్నారు, విశ్వవిద్యాలయ జూవాలజి విభాగ అధిపతి ఆచార్య జి. షమితా అద్యక్షతన, విభాగ సెమినార్ హాల్ లో నిర్వహిస్తున్న రెండు రోజుల కార్యశాల యూజెస్ ఆఫ్ రేకాంబినెంట్ డీఎన్ఏ టెక్నాలజీస్ ఇన్ హెల్త్ కేర్ ముగింపు సమావేశంలో ముఖ్య అతిదిగా పాల్గొని ప్రసంగించారు, కార్యశాలలో నేర్చుకున్న విజ్ఞానం, స్పీకర్స్ నుంచి తెలుసుకున్న పరిశోధన అంశాలు విద్యార్థులు తమ తమ సబ్జెక్టులో ముందుకు పోవటానికి మరింత దోహద పడుతుంది అన్నారు, హెల్త్ కేర్ లో భారతదేశంలో విస్తృత అవకాశాలు ఉన్నాయని, వ్యాక్సిన్ లలో ప్రపంచాన్ని శాసించే స్థాయికి భారతదేశం ఉంది అన్నారు, ఆ దీశాగా తక్కువ ఖర్చు, ధర, అందరి అందుబాటులో ఉండే వ్యాక్సిన్ లు రావాలి అన్నారు, ఈ కార్యక్రమంలో యు.జి.సి. కోఆర్డినేటర్ ఆచార్య ఆర్. మల్లికార్జున రెడ్డి, ఆచార్య ఈసం నారాయణ, ఆచార్య శేషాద్రి, విభాగ బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రతి మహిళా ఆర్థికంగా ఎదగాలి

**రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు మిషిన్స్ పంపిణీ**
**రోటరీక్లబ్ అధ్యక్షులు శారు ప్రభాకర్ రెడ్డి**




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

మహిళా సాధికారతను పెంపొందించడానికి, వారిలోని ఉత్సాహాన్ని ప్రోత్సహించడానికి రోటరీ క్లబ్ హన్మకొండ ఆధ్వర్యంలో మడిపల్లి గ్రామంలోని మహిళలకు బిజీఆర్ సంస్థ, బాలకోటి రెడ్డి, అంచూరి విజయ్ కుమార్ సహకారంతో కుట్టుమిషన్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు శారు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగే విధంగా తమ కాళ్లపై తమ నిలబడి తమ యొక్క శక్తిని చాటి, గర్వించే విధంగా ఈ అవకాశాన్ని మీకు సద్వినియోగం చేసుకోవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ప్రవీణ్ రావు, కోశాధికారి అంచూరి విజయ్ కుమార్, సర్వీస్ ప్రాజెక్టు డైరెక్టర్ గంగోజుల నరేష్, క్లబ్ సభ్యులు బేతి రవీందర్ రెడ్డి, గోలి రవికుమార్, వంగ రాజీ రెడ్డి, సందశాని నరేష్, నోముల ప్రసాద్, మాదాల సతీష్ కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# కమలాపూర్, ఉప్పల్, ఎల్కతుర్తిలలో విద్యుత్ వినియోగదారుల సదస్సు

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఈ రోజు కమలాపూర్ లోని ఏఈ కార్యాలయ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్ట్ ఏర్పాటుచినట్లు టీజీ ఎన్పీడీసీఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్పర్సన్ తెలిపారు. కమలాపూర్, ఉప్పల్, ఎల్కతుర్తి ఈ మూడు సెక్షన్ లో ఉన్న గ్రామాల వినియోగదారులు ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చుడం, ఓల్టేజ్ హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలున్న మీటర్లు మార్చుడం, నూతన సర్వీసులు మంజూరు, అదనపు లోడు క్రమబద్ధీకరణ, సర్వీస్ పేరు మార్పు, వాడకానికన్నా మొత్తంలో గల బిల్లులు కేటగిరి మార్పు, సర్వీసు రద్దు మొదలగు వాటికి సంబంధించి విద్యుత్ వినియోగదారులు వ్రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చు అని తెలిపారు. ఈ ఫిర్యాదులు ఉ. 10:30 నుండి మ. 01:00 వరకు స్వీకరించబడునని అన్నారు కావున టీజీ ఎన్పిడిసిఎల్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వి. వేణుగోపాల చారి, చైర్ పర్సన్ కే. రమేష్, మెంబర్ టెక్నికల్, ఆర్ చరణ్ దాస్ మెంబర్ ఫైనాన్స్, ఎం. రామారావు ఇండిపెండెంట్ మెంబర్ కోరారు.

# పరీక్షా కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను గురువారం సందర్శించారు. హనుమకొండ వడ్డేపల్లి లోని ప్రభుత్వ పింగిళి బాలికల జూనియర్ కళాశాల, హనుమకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, రెజోనేన్స్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పరిశీలించారు. పరీక్షా కేంద్రాలలో చేసిన తాగునీరు, తదితర ఏర్పాట్లను గురించి అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

# పలు ఆసుపత్రులను తనిఖీ చేసిన రాష్ట్ర ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుమిత్ర నాయర్

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



కమిషనర్ కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశం ప్రకారం గురువారం రాష్ట్ర ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుమిత్ర నాయర్ పిసి, పిఎన్.డిటి అండ్ ఎంటిపి యాక్ట్ ప్రకారం హనుమకొండ, వరంగల్ లో పలు ఆసుపత్రులను తనిఖీ చేయడం జరిగింది. వారి యొక్క అనుమతులను, రికార్డులను పరిశీలించడం జరిగింది. నిబంధనలు ప్రకారం చట్టం ఉల్లగించిన వారి పై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చెక్ అప్ కోసం వచ్చిన వారికి లింగ వివక్షత ఆడపిల్ల ప్రాముఖ్యత గురించి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ పిఓఎంసిహెచ్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ మంజుల, హెచ్ఈఓ రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# తెలంగాణ మాండలిక భాషలో భూమనార్య శతకము పుస్తకావిష్కరణ

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు విభాగంలో మదగాని విజయలక్ష్మి రచించిన భూమనార్య శతకం పుస్తక ఆవిష్కరణ సభకు తెలుగు శాఖ అధ్యక్షులు డా.మామిడి లింగయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కెయు. ఉపకులపతి ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి భూమనార్య శతకం పుస్తకం ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ఈ పుస్తకాన్ని పూర్వ ఉపకులపతి తెలుగు విశ్వవిద్యాలయం ఆచార్య అనుమాండ్ల భూమయ్యకి అంకితం ఇచ్చిన పుస్తక రచయిత్రి మదగాని విజయలక్ష్మిని అభినందించారు. వారు మాట్లాడుతూ తెలంగాణ మాండలికం ప్రధానంగా పల్లెటూర్లలోని వాడుక భాష, సహజమైన వ్యవహారిక భాషతో ఈ భూమనార్య శతకం భవిష్యత్తులో ఈ పుస్తకం 10వ తరగతిలోపు పాఠ్యపుస్తకంగా తీసుకోదగ్గ నాణ్యత గల పుస్తకమని వారు తెలియజేశారు. పుస్తక స్వీకర్త తెలుగు విశ్వ విద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య అనుమాండ్ల భూమయ్య మాట్లాడుతూ భూమనార్య మాట బుద్ధి మాట మకుటంతో మదగాని విజయలక్ష్మి రాసిన భూమనార్య శతకం ఒక విశేషమైందని, ఆధ్యాత్మిక సామాజిక చిత్రణ గలదని శతకం రాసిన విజయలక్ష్మిని అభినందించడం జరిగింది. ఆత్మీయ అతిథిగా కేయూ పాలక మండలి సభ్యులు డాక్టర్ చిర్ర రాజు గౌడ్ మాట్లాడుతూ ఈ పుస్తకంలో మొత్తం 108 పద్యాలలో తెలంగాణ భాష యాసలో నిక్షిప్తమై ఉన్నది. భాషా పరిశోధకులకు అమూల్యమైనదని వారు తెలియజేశారు. ప్రముఖ కవి గిరిజా మనోహర్ రావు మాట్లాడుతూ నిర్జీవమై పోతున్న పల్లె పదాలను పట్టుకొని భూమనార్య శతకంలో పొందుపరిచినారని, ఎంతో విలువైన పదాలను భద్రపరచవలసి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. సంఘాల కోమల, డాక్టర్ స్వామి నాయక్, బేరి దేవెందర్, అభిరామ్, వేణు,ఎర్ర రాజు , ప్రసాద్ నిత్యానందం, విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





## పోలీసులు ఉన్నారనే ధైర్యాన్ని ప్రజలకు కలిగించాలి

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**




**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

పోలీసులు వున్నారు మనకు సాయం చేస్తారనే ధైర్యాన్ని ప్రజలకు కలిగించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బందికి సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెట్రోకార్, ఇంటర్ సెప్టార్‌కార్, హైవే పెట్రోలింగ్ విధులు పోలీస్ సిబ్బందితో వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో ముందుగా సిబ్బంది ఎవిధమై విధులు నిర్వహిస్తున్నారని పోలీస్ కమిషనర్ సిబ్బందిని అడిగితెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఫిర్యాదు వచ్చిన వెంటనే సిబ్బంది స్పందించి ఫిర్యాదు వద్దకు చేరుకోని వారి సమస్యను అడిగి తెలుసుకొని పరిస్కారించడం లేదా పోలీసు స్టేషన్ అధికారి దృష్టికి తీసుకవెళ్ళడం చేయాలని, ప్రధానంగా పెట్రొలింగ్ నిర్వహించే సిబ్బంది విజుబుల్ పోలీసింగ్‌లో భాగంగా నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, ముఖ్యంగా రద్దీ ప్రాంతాల్లో పెట్రోలింగ్ అధికంగా చేయాలని, నేరం జరిగిన తరువాత పోలీసులు వెళ్ళేదాని కన్నా నేరం జరగకుండా చేయడం మంచిదని, ఇది దృష్టిలో పెట్టుకొని పెట్రోలింగ్ విధులు నిర్వహించాలని, అలాగే రాత్రి సమయాల్లో ప్రజలు మనపై వున్న నమ్మకానికి తగ్గట్లుగా పెట్రొలింగ్ చేసి చోరీలను నియంత్రించాలని, పెట్రో సిబ్బంది పెట్రోలింగ్ మాత్రమే కాకుండా ఎద్కైనా ట్రాఫిక్ సమస్య వచ్చినప్పుడు కూడా వేంటనే స్పందించి ట్రాఫిక్ క్రమబద్దీకరించాలని. ఫిర్యాదుదారుల మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ తెలంగాణ పోలీస్ శాఖ కీర్తి ప్రతిష్టలు పెంచాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు డిసిపి రవి, పోలీస్ కంట్రోల్ రూం ఇన్స్‌స్పెక్టర్ విశ్వేశ్వర్, ఐటీకోర్ ఇన్స్‌స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గోన్నారు.

## పదవీ విరమణ చేసిన హెూంగార్డ్‌ను సత్కరించిన సీపీ



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

సుధీర్ఘ కాలం వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో హెూంగార్డ్ విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన హెూం గార్డ్ మొహిన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ గురువారం సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. భవిష్యత్ లో ఆరోగ్య పట్ల శ్రద్ద వహించాలని సిపి పదవి విరమణ చేసిన హెూం గార్డ్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు రవి సురేష్ కుమార్, ఏసీపీ నాగయ్య, ఆర్ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## చట్టం ఉల్లంఘిస్తున్న వారి వివరాలు డయల్ 104,1098, 100కి తెలుపండి

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

కమిషనర్ కుటుంబ సంక్షేమశాఖ ఆదేశం ప్రకారం గురువారం వరంగల్ జిల్లాలో రాష్ట్ర ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుమిత్ర నాయర్ పీసీ, పిఎన్డిటి అండ్ ఎంటిపి ఆక్ట్ ప్రకారం హనుమకొండ, వరంగల్ లోని పలు ఆసుపత్రులను విజిట్ చేయడం జరిగింది. నిబంధనలు ఉల్లగించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చట్టం ఉల్లంఘిస్తున్న వారి వివరాలు 104,1098 లేదా డయల్ 100 కి తెలియచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డా అర్చన మాత శిశు సంరక్షణ అధికారి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## పింగిళి మహిళా కళాశాలలో ఘనంగా నిర్వహించిన యువ ఉత్సవ్-2025

**జిల్లాస్థాయి సాంసృతిక ప్రతిభా పాటవ పోటీలు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల ,హనుమకొండలో నెహ్రూ యువ కేంద్రం, వరంగల్ వారి ఆధ్వర్యంలో యువ ఉత్సవ్ -2025 జిల్లాస్థాయి యువజనోత్సవ కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రతిభా పాటవ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి వహించి మాట్లాడుతూ యువతలో దాగి ఉన్న సృజనాత్మకతను ప్రదర్శించడానికి ఈ పోటీలు ఎంతగానో ఉపయోగపడు తాయని అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎ. శ్రీనివాస్ జిల్లా ట్రెజరీ ఆఫీసర్ మాట్లాడుతూ యువ ఉత్సవ్ కార్యక్రమం యువత ప్రతిభకు తార్కాణంగా నిలుస్తున్నదనీ, నృత్యం, కవితారచన, వక్తృత్వ పోటీలు మొదలయిన ప్రతిభా పాటవ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నందుకు వారందరినీ అభినందిస్తున్నాననీ అన్నారు. కార్యక్రమంలో గౌరవ అతిథులుగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎన్. రాజన్న, ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ ఎస్.శ్రీధర్, నెహ్రూ యువకేంద్రం సూపరింటెండెంట్ బి.దేవిలాల్, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి.శ్రీకాంత్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్.శ్రీనివాస్ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించి యువతను చైతన్య పరిచారు. యువజానోత్సవాలలో భాగంగా జిల్లాలోని యువతీ యువకులకు యంగ్ రైటర్స్, యంగ్ ఆర్టిస్ట్, ఫోటోగ్రఫీ, ఉపన్యాసం, జానపద నృత్యం(గ్రూప్), సైన్స్ ఎగ్జిబిషన్ (గ్రూప్, వ్యక్తిగత) మొదలైన పోటీలు నిర్వహించి అత్యంత ప్రతిభ కనబరిచిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు బహుమతితోపాటు ప్రశంసా పత్రం అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డా.సురేష్ బాబు, అకాడమిక్ కో ఆర్డినేటర్ డా. ఎం.అరుణ, ఎన్ఎస్ఎస్ 1,2,3 యూనిట్ ప్రోగ్రాం అధికారులు కవిత, రామా రత్నమాల, డా. వి.మమత, అధ్యాపకులు సామ్యేల్ ప్రవీణ్ కుమార్, సుజాత, మధు, డా.లక్ష్మీ కాంతం, డా.సునీత, రాజేశ్వరి, డా.బాలరాజు, రేణుక, శ్రీలత, అరుణ, సారంగపాణి, జ్యోతి, లకన్ సింగ్, యుగంధర్, వివిధ కళాశాలల విద్యార్థులు, యువతీ యువకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయంతం చేశారు.

## వివాహితపై అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తికి జైలు శిక్షతో జరిమానా

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మడికొండ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ పత్రిక ప్రకటన ప్రకారం రాంపేట్ గ్రామానికి చెందిన వివాహిత పై 22 జూలై 2017 నాడు సాయంత్రం 5 గంటలకు వివాహిత భర్త పొలం వద్దకు వెళ్ళినది గమనించి ఇదే గ్రామానికి చెందిన మీరాల రాజు అనే వ్యక్తి మహిళ తన ఇంటి వద్ద ఉండగా అక్రమంగా ప్రవేశంచి మహిళపై అసభ్యకరంగా ప్రవర్తించినాడు అని అప్పటి ఎస్ఐ ఎస్. మధు ప్రసాద్ గారు కోర్టు లో ఛార్జిషీట్ దాకలు చేయిగా, కోర్టు విచారణలో భాగంగా కోర్టు కాన్స్టేబుల్ వి. రాజేష్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టాగా, ప్రాసిక్యూషన్ తరపున ఎస్. దుర్గబాయ్ వాదించగా నిందితుడిపై నేరం రుజువు అయినందున హన్మకొండ మొదటి అదనపు నాయమూర్తి చింతాడ శ్రావణ స్వాతి ఒక్క సంవత్సరం జైలు శిక్ష, 6000/-రూపాయల జరిమానా, విధించినారాని మడికొండ సీఐ పుల్యాల కిషన్ తెలిపినారు. కోర్టు లైసన్ ఆఫీసర్ పరమేశ్వరి, మడికొండ ఎస్సై రాజ్ కుమార్, కోర్ట్ హెూంగార్డ్ సదానందం, మడికొండ పోలీస్ వారు సహకరించినారని తెలిపారు.

## వీసా గడువు ముగిసినా నగరంలోనే తిష్ట

**ముగ్గురిని విదేశీయులను అరెస్టు చేసిన పోలీసులు**

**హైదరాబాద్,మార్చి6((జై భీమ్ న్యూస్) :) :**

నగరంలో చాలామంది విదేశాల నుంచి వచ్చి వీసా గడుపు ముగుస్తున్నా అక్కడకు వెళ్లడం లేదు. దీంతో ఇలాంటి వారిని పట్టుకునేందుకు పోలీసులు విస్తృత తనిఖీలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే వీసా గడువు ముగిసినా నగరంలో అక్రమంగా ఉంటూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న ముగ్గురు విదేశీయులను వెస్ట్‌జోన్ పోలీసులు అదుపులోకి తీసుకుని వారి దేశాలకు పంపించారు. లైబీరియాకు చెందిన కర్మో మార్టిన్ స్టూడెంట్ వీసాపై 2019లో నగరానికి వచ్చాడు. నిజాం కళాశాలలో 2020 నుంచి 2023 వరకు చదువుకున్నాడు. బ్యాక్ లాగ్‌లు ఉన్నాయని తప్పుడు సమాచారం ఇస్తూ వీసాను పొడిగించుకుంటున్నాడు. సీసీఎస్ అధికారులు అతడిని అదుపులోకి తీసుకొని ఫిబ్రవరి 26న లెబనాన్‌కు పంపించారు. ఉగాండాకు చెందిన పి కబటుకు మేరీ అపోలో ఆస్పత్రిలో చికిత్స తీసుకోవాలంటూ మెడికల్ వీసాపై 2024 డిసెంబర్‌లో నగరానికి వచ్చింది. నగరంలో ఉంటూ వ్యభిచారం చేస్తుండగా సీసీఎస్ అధికారులు అరెస్ట్ చేశారు. విచారణలో మెడికల్ వీసాపై వచ్చిన మేరీ ఇప్పటి వరకు అపోలో ఆస్పత్రికి వెళ్లలేదని తెలుసుకున్నారు. ఆమెను ఈనెల 4న ఉగాండాకు తిరిగి పంపించారు. నైబీరియాకు చెందిన స్టూడెంట్ వీసాపై 2022లో నగరానికి వచ్చాడు. ఏవీ కాలేజ్‌లో చదువుకునేందుకు వీసా తీసుకున్న ఇతడు కనీసం అడ్మిషన్ కూడా తీసుకోకుండా అక్రమంగా ఉంటున్నాడు. వ్యభిచార గృహం నిర్వహణ కేసులో సీసీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇతడిని ఈనెల 5న లైబీరియాకు పంపించారు.

## కాంగ్రెస్ పాలనలో ఏ ఒక్కవర్గం సంతోషంగా లేరు

**స్కాలర్‌షిప్‌లు రాక విద్యార్థుల తీవ్ర ఇబ్బందులు**

**రేవంత్‌రెడ్డి అవగాహన లేని పాలనతో కష్టాలు : హరీశ్‌రావు**

**హైదరాబాద్,మార్చి6((జై భీమ్ న్యూస్) :):**



కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో ఓ వర్గం సంతోషంగా లేరని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. పాలనపై అవగాహన సీఎం రేవంత్‌రెడ్డి అవగాహనరాహిత్యంతో అందరూ ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా స్కాలర్‌షిప్‌ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు పేద, మధ్యతరగతి విద్యార్థులకు శాపంగా విమర్శించారు. విదేశీ విద్యా పథకం కింద ఎంపికై, విదేశాలకు వెళ్లిన విద్యార్థులు స్కాలర్ షిప్ డబ్బులు రాక ఆవేదన చెందుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేకపోవడం దుర్మార్గమన్నారు. నిధులు విడుదల చేయకుండా తాత్సారం చేస్తుండడం.. పేద, మధ్యతరగతి విద్యార్థులకు శాపంగా మారుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విషయమై డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, విద్యార్థులు ఇబ్బంది పడుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి రాలేదని, స్కాలర్‌షిప్‌ల బకాయిల విడుదలకు మార్చి వరకు సమయం ఉందని మంత్రి సీతక్క సమాధానం ఇచ్చారని గుర్తుచేశారు. ఆ మాట చెప్పి మూడు నెలలు పూర్తి కావస్తుందని, ఇప్పటివరకు మూడు రూపాయల బకా యిలు కూడా చెల్లించిన దాఖలు లేవని వెల్లడించారు. రేవంత్ సర్కారుకు బడా కాంట్రాక్టర్లకు బిల్లులు విడుదల చేయడంపై ఉన్న ధ్యాస, పేద విద్యార్థుల చదువులకు బకాయిలు చెల్లించడంపై లేదని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సహా అగ్రవర్ణ పేద విద్యార్థులు విదేశాలకు వెళ్లి, ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యంతో కేసీఆర్ ప్రారంభించిన విదేశీ విద్య పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నీరుగారుస్తున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు ఒక్క విద్యార్థిని కూడా ఈ పథకం కింద ఎంపిక చేయలేదన్నారు. ఏడాదిన్నరగా ప్రక్రియ దరఖాస్తుల దశలోనే నిలిచిపోయిందని చెప్పారు. కొం దరు దరఖాస్తుదారులు ఇప్పటికే అప్పులు చేసి విదేశీ విద్యకు వెళ్లగా, మరికొందరు ఆర్థిక పరిస్థితులు అనుకూలించక పథకంలో ఎంపిక అవుతామేమో అనే ఆశతో ఇక్కడే ఉండి ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం మొద్దునిద్రను వీడి తక్షణమే స్కాలర్షిప్ బకా యిలను విడుదల చేయాలని, విదేశీ విద్య పథకం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిచేసి పేదలకు విదేశాల్లో చదివే అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem సామాన్యుడి ఆయుధంగా

# అడుగంటుతున్న భూగర్భ జలాలు

ఆందోళన చెందుతున్న రైతులు



**పెద్దపల్లి,మార్చి6((జై భీమ్ న్యూస్) :):**

రోజురోజుకూ భూగర్భ జలాలు పడిపోతున్నాయి. దీంతో ఒక వైపు బోర్లు ఎత్తిపోతుండగా.. మరో వైపు బావుల్లో నీరు అడుగంటి పోతున్నాయి. దీంతో సాగు కష్టాల్లో, ఆర్థిక నష్టాల్లో రైతులు కూరుకుపోతున్నారు. నిన్న మొన్నటి వరకు పెద్దపల్లి జిల్లాపై కుండగా ఉన్న కాళేశ్వరం ప్రాజెక్టులోని అంతర్భాగమైన అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో చుక్కనీరు లేకపో వడంతో బోర్లు, బావులు అడుగంటుతున్నాయి. దీంతో రైతులు తిరిగి బోర్లు వేసుకోవడం, బావులను పూడిక తీయడం లాంటి పనులను చేపడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. తలాపున పారుతున్న గోదావరి నీ సేను నీ సెలుక ఎడారి అని స్థానిక కవి రచయిత మల్లావజ్జల సదాశివుడు మూడు దశాబ్దాల క్రితం తెలంగాణ సాగు నీటి కష్టాలను ఏకరువు పెట్టగా పదేళ్ల తర్వాత తిరిగి అదే పరిస్థితులు నెలకొనడంతో కాంగ్రెస్ పాలన వచ్చింది కష్టాలను వెంట బెట్టుకొని వచ్చిందనే విధంగా పాలన సాగుతుండటంతో రైతుల్లో అసహనం వ్యక్తం అవుతున్నది. పెద్దపల్లి జిల్లాలోని మంథని, ముత్తారం, పాలకుర్తి, అంతర్గాం, ధర్మారం మండలాల్లో భూగర్భ జలాలు పడిపోతున్నాయి. 2023 ఫిబ్రవరి నెలలో భూగర్భజలాలు 5.47మీటర్ల లోతులో ఉండగా 2024ఫిబ్రవరి మాసంలో 5.09మీటర్ల లోతులో, 2025 ఫిబ్రవరి మాసంలో 5.44మీటర్ల లోతులోకి పడిపోయాయి. బీఆర్ఎస్ పార్టీతో కక్షతో కాళేశ్వరంను పక్కన పెట్టి తెలంగాణ రైతాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిలువునా ముంచుతున్నదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ పాలనలో మోటార్లతో పని లేకుండానే కాలువల్లో సాగు నీరు పారిందని, కాళేశ్వరం గేట్లు ఎత్తడంతో బోర్లన్నీ ఎత్తిపోయి బోర్లల్లో కూడా చుక్క నీరు రావడం లేదని మూడేళ్ల దాకా ఇక సాగు అంతేనా..? అలాగైతే తాము ఎలా బ్రతుకుతామని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## బెజెపి శ్రేణుల్లో కొత్త ఉత్సాహం

రెండు ఎమ్మెల్సీల గెలుపుతో సంబరాలు

**హైదరాబాద్,మార్చి6((జై భీమ్ న్యూస్) :):**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపుతో బీజేపీలో కొత్త ఉత్సాహం నెలకొంది. రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు విజయఢంకా మోగించడంతో కమలం పార్టీలో నయా జోష్ కనిపిస్తోంది. పార్టీ కార్యాలయం వద్ద గత రెండురోజులుగా సందడి వాతావరణం కనిపిస్తోంది. వచ్చిపోయే వారితో పాటు, ఒకరినొకరు అభినందనలు తెలుసుకుంటున్నారు. రానున్న గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లోనూ ఇదే జోష్ చూపాలని పార్టీ నేతలు చర్చిస్తున్నారు. ఈ జోష్‌తోనే రాబోయే అన్ని ఎన్నికల్లోనూ విజయం సాధించాలనే పట్టుదలతో ఉంది బీజేపీ. ఇందు కోసం ఇప్పటి నుంచే ప్రణాళికలను కూడా రూపొందిస్తోంది. ఇక తెలంగాణలో కాంగ్రెస్‌ను ప్రత్యామ్నాయం తామే అని బీజేపీ నేతలు చెబుతున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఛరిష్మా తెలంగాణలో డబుల్ ఇంజిన సర్కార్ తథ్యమని కమలనాథులు అంటున్నారు. వచ్చే స్థానిక సంస్థలు, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని యోచన చేస్తోంది. త్వరలోనే ఎమ్మెల్యే ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులతో ప్రధాని మోదీతో సమావేశం ఏర్పాటు చేసేందుకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు సమన్వయం చేస్తున్నారు. ఇదిలావుంటే బీజేపీ కార్యాలయంలో రెండు ఎమ్మెల్సీల గెలుపుతో సంబురాలు చేసుకున్నారు. కరీంనగర్-నిజామాబాద్- ఆదిలాబాద్- మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంతో పాటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్ని కూడా బీజేపీ కైవసం చేసుకోవడంతో ఆ పార్టీ నేతల్లో సంబరాలు అంబరాన్నంటాయి. టీచర్ ఎమ్మెల్సీగా మల్క కొమరయ్య ,పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి విజయం సాధించారు.తెలంగాణలో కొత్తగా ఎన్నికైన బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులు మల్క కొమరయ్య, అంజిరెడ్డిలకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అభినందనలు తెలియజేశారు. ఎక్స్ వేదికగా మోదీ స్పందిస్తూ.. 'బీజేపీ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు ధన్యవాదలు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్సీ అభ్యర్థులకు అభినందనలు. ప్రజల మధ్య ఉంటూ వారి కోసం ఎంతో శ్రద్ధతో పనిచేస్తున్న బీజేపీ కార్యకర్తలను చూసి నేను చాలా గర్వపడుతున్నాను' అంటూ ప్రధాని మోదీ ట్వీట్ చేశారు.

## ఎమ్మెల్సీ కావాలని అడగబోను

కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్,మార్చి6((జై భీమ్ న్యూస్) :):**

తాను ఎమ్మెల్సీ అడగటం లేదని, తాను అడగనని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ నేత జగ్గారెడ్డి స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ కావాలని దేబురించే పరిస్థితి తనకు లేదన్నారు. తనకు పార్టీ ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఇచ్చిందని, పోటీ చేసినా పరిస్థితులు అనుకూలించక ఓడిపోయాయని, మూడు సార్లు ఎమ్మెల్యేగా ఉన్నానని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ పదవి కావాలని పదేపదే అడిగే గుణం తనది కాదని ఆయన తెలిపారు. గురువారం ఆయన ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఈ విషయంలో మీడియా మిత్రులు ఎవరూ కూడా ఎమ్మెల్సీ విషయంలో ఊహాగానాల వార్తలు రాయొద్దని ఆయన సూచించారు. 2017 లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సభ ఏర్పాట్ల గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లాలని, ఆరు నెలల నుంచి ఢిల్లీకి వెళ్లి రాహుల్‌కు చెప్పాలని అనుకుంటున్నట్లు ఆయన స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ సభ ఏర్పాట్లు, ఎలాంటి పరిస్థితుల్లో ఆ సభ ఏర్పాట్లు చేశానో రాహుల్‌కు స్వయంగా చెప్పాలని ఢిల్లీకి వెళుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఢిల్లీకి వెళ్లిన తర్వాత రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దొరికితే ఆయనతో మాట్లాడుతానని ఆయన స్పష్టం చేశారు.

# నిలిపివేసిన 117 కళాశాల డిగ్రీ సెమిస్టర్ ఫలితాలు తక్షణమే విడుదల చేయాలి

కెయు. విసి బిల్డింగ్ ముందు పి.డి.ఎస్.యు. ధర్నా
వి.సి ఆచార్య కె.ప్రతాపరెడ్డికి వినతిపత్రం అందజేత

**హన్మకొండ జిల్లా కాకతీయ యూనివర్సిటీ జై భీమ్ న్యూస్**




కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని వివిధ కోర్సుల డిగ్రీ మొదటి, మూడో, అయిదో సెమిస్టర్ పరీక్ష ఫలితాలు మంగళవారం విడుదల కాగా.. వర్సిటీ పరిధిలోని 117 ప్రైవేట్ కళాశాలల ఫలితాలు నిలిపివేయడాన్ని నిరసిస్తూ ప్రోగ్రెస్సివ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ యూనిటీ (పి.డి.ఎస్.యు) కాకతీయ విశ్వవిద్యాలయం కమిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ విసి బిల్డింగ్ ముందు ధర్నా నిర్వహించడం తో పాటు కాకతీయ యూనివర్సిటీ వీసీ ఆచార్య కె.ప్రతాపరెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. గురువారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా పి.డి.ఎస్.యు కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు బి.బాల కృష్ణ, ప్రధాన కార్యదర్శి వి.కావ్యలు మాట్లాడుతూ విశ్వవిద్యాలయానికి డీన్ అకాడమిక్ ఆడిట్ కు బకాయిలు చెల్లించకపోవడం వల్లే ఫలితాలు నిలిపివేశామని యూనివర్సిటీ అధికారులు తెలపడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. కేయూ పరిధిలో 304 డిగ్రీ కళాశాలలు ఉంటే వాటిలో బకాయిలు చెల్లించని 117 కళాశాల విద్యార్థుల సెమిస్టర్ ఫలితాలు నిలిపివేయడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఇతర కళాశాలల విద్యార్థులు ఫలితాలు చూసుకొని సంతోషం వ్యక్తం చేస్తుండగా.. ఫలితాలు రానివారి పరి స్థితి అయోమయంగా ఉందన్నారు. రాష్ట్రంలో స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ పై ఆధారపడి కొన్ని ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు కొనసాగుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు నేటికీ విడుదల చేయకపోవడంతో ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోతున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్వాకం వలన ప్రైవేట్ డిగ్రీ కళాశాలల నిర్వహణ, అధ్యపకుల జీత,భత్యాలు గాలిలో దీపంలా మారిందన్నారు. యూనివర్సిటీకి ఫీజులు చెల్లించని ప్రైవేట్ డిగ్రీ కళాశాలలతో చర్చించాలని యూనివర్సిటీ అధికారులను కోరారు. ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు చేసిన తప్పిదాలకు విద్యార్థులను బాధ్యులను చేసి వారి జీవితాలతో చెలగాటమాడటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు? ఇప్పటికైనా విశ్వవిద్యాలయాల అధికారులు తక్షణమే స్పందించి నిలిపివేసిన 117కళాశాల డిగ్రీ సెమిస్టర్ ఫలితాలు విడుదల చేయాలనీ, లేని పక్షంలో పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. కాకతీయ యూనివర్సిటీ ఉపాధ్యక్షులు గణేష్, శ్రీ చందన, సహాయ కార్యదర్శులు యాదగిరి, సాధన, నాయకులు పెరియార్, చారి, శ్రీజ, సౌమ్య, నాగరాజు, వంశీ, పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి అటవీ ప్రాంతంలో చిరుత సంచారం

ఆందోళనలో స్థానిక ప్రజానీకం
చిరుత సంచారాన్ని ధృవీకరించని అటవీశాఖ

**జయశంకర్ భూపాలపల్లి,మార్చి6((జై భీమ్ న్యూస్) :):**

వామ్మో.. పులి సంచరిస్తోందంటూ జిల్లాలో పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఎక్కడిదో వీడియో తెలియదుకానీ సోషల్ మీడియాలో మాత్రం వైరల్ అవుతోంది. గోరుగత్తుపల్లి శివారులోని బొక్కిచెరువు సమీపంలో చిరుత పులి సంచరిస్తుందని పుకార్లు జోరుందు కున్నాయి. మొక్కజొన్న చేను వద్ద చిరుత పులి తిరుగుతున్న వీడియోను ఓ మహిళ రికార్డు చేసిందంటూ సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. అయితే అధికారులు మాత్రం పులి పాదముద్రలు గుర్తించాకే స్పష్టత ఇస్తామని చెబుతున్నారు. స్థానికులు మాత్రం చిరుత పులి వార్తలపై ఆందోళన చెందుతున్నారు. ఏది ఏమైనా చిరుత సంచారం వార్త జిల్లాలో తీవ్రం భయాందోళనకు గురిచేస్తోంది.అయితే జిల్లాలో గత 15 రోజులుగా పులి సంచారం తీవ్ర కలకలం రేపుతోంది. అయితే ఓ చోట కనిపించిందంటూ అటవీ అధికారులకు సమాచారం అందడం, వారు అక్కడకు చేరుకుని పాదముద్రలు గుర్తించేలోగా వేరే ప్రదేశానికి వెళ్లిపోవడం జరుగుతూ వస్తోంది. గత పది రోజులుగా ఇదే పరిస్థితి నెలకొంది జిల్లాలో. ఈ క్రమంలో గోరుగత్తుపల్లికి సంబంధించిన ఓ వీడియో మాత్రం సామాజిక మాధ్యమాల్లో తెగ వైరల్‌గా మారింది. ఆ గ్రామానికి చెందిన ఓ మహిళా రైతు ఈ వీడియోను చిత్రీకరించినట్లు చెబుతున్నారు. మొక్కజొన్న చేను గట్టుపై నుంచి చిరుత వెళ్తున్న దృశ్యాలు ఆ వీడియోలో కనిపిస్తున్నాయి. అయితే ఈ వీడియోను చూసిన అటవీ శాఖ అధికారులు మాత్రం.. పులి సంచారాన్ని ఇంకా ధృవీకరించలేదు. ఆ ప్రాంతానికి వెళ్లి అక్కడ పులి పాదముద్రలు గుర్తించాకే నిర్ధారిస్తామని ఫారెస్ట్ అధికారులు చెబుతున్నారు. అయితే వీడియో తమ ఊరిదే అని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ విషయాన్ని స్థానికులు కన్ఫామ్ చేస్తున్నప్పటికీ అటవీ శాఖ అధికారులు మాత్రం నిర్ధారించడం లేదు. గత మూడు వారాలుగా ఈ ప్రాంతంలో పులి సంచరిస్తోంది. భూపాలపల్లి జిల్లాలోని మహాదేవ్‌పూర్, కాటారం అటవీ ప్రాంతాల్లో పులి సంచరిస్తూ.. వరంగల్ జిల్లా నల్లబెల్లి, మహబూబాబాద్ జిల్లా గంగారం వరకు వెళ్లి అదే పులి తిరిగి వస్తోందన్నది అక్కడి వారు చెబుతున్నారు. పులి సంచారంపై స్థానికులు మాత్రం తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే చాలా గ్రామాల్లో పులి సంచారం ఉంది, అటువైపు వెళ్లవద్దని దప్పు చాటింపు వేయిస్తున్నారు. అలాగే అడవిలోకి వెళ్లే రైతులు, పశువులకాపర్లు జాగ్రత్తగా ఉండాలని అటవీ అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

## విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్ట్ భవనం

**విజయవాడ,మార్చి6((జై భీమ్ న్యూస్) :):**


విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్టు భవన్ నిర్మాణానికి ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి గురువారం ఉదయం శంఖుస్థాపన చేశారు. స్థానిక సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శంకుస్థాపన కార్యక్రమంలో భువనేశ్వరి పాల్గొన్నారు. విజయవాడ టీచర్స్ కాలనీలోని సాయిబాబా గుడి వీధిలో 600 గజాల స్థలంలో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ.. ఐదంతస్థుల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందని.. సమాజానికి ఏది అవసరమో, సేవభావంతో అది చేసేందుకు ఎన్టీఆర్ ట్రస్టు ఎప్పుడూ ముందు ఉంటుందని తెలిపారు. ప్రజలకు ఏదైతే చెప్పామో అది చేసి చూపటమే ఎన్టీఆర్ ట్రస్ట్ లక్ష్యమని పేర్కొన్నారు. రక్తదానంతో పాటు తలసేమియా వ్యాధితో బాధపడే చిన్నారులను ఆదుకునే లక్ష్యంతో ఇక్కడ సేవలు అందిస్తామని భువనేశ్వరి స్పష్టం చేశారు. అత్యవసర వైద్య సేవకు ట్రస్టు తలుపులు ఎప్పుడు కొట్టినా 24 గంటలూ అందుబాటులో ఉంటామన్నారు. ఫిబ్రవరి 2026లో విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు అందుబాటులోకి వస్తాయని నారా భువనేశ్వరి చెప్పారు. విద్య, వైద్య సేవా కార్యక్రమాలు రాష్ట్రంలో మరింత విస్తృతం చేసే లక్ష్యంతో భవన నిర్మాణం చేపడతామన్నారు. సమాజానికి తిరిగి ఇవ్వాలని దాతృత్వం చాటుకునే వారు తమతో చేతులు కలపాలని కోరుతున్నామన్నారు. 25 ఏళ్లుగా నిరంతర సేవలు అందిస్తున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా హైదరాబాద్‌లో ప్రారంభమైన ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు వివిధ ప్రాంతాలకు విస్తరిస్తున్నామన్నారు. నైపుణ్యం శిక్షణ ద్వారా మహిళలు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. నిరుపేద విద్యార్థులు ఎందరికో ఉచిత విద్య ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అందిస్తున్నామని, ఎప్పుడు ఎక్కడ విపత్తులు వచ్చినా సేవలు అందించేందుకు ఎన్టీఆర్ ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటోందని పేర్కొన్నారు.

## కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాత పెట్టారు

ఇప్పటికైనా ఇచ్చిన హామీలు నెరవేర్చండి
ఎమ్మెల్సీల విజయంతో మా బాధ్యత పెరిగింది
ప్రజా సమస్యలపై ఇక చట్టసభల్లో నిలదీస్తాం
సిఎం రేవంత్ గాలి మాటలకు సమాధానం చెప్పాలా
మీడియా సమవేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్,మార్చి6((జై భీమ్ న్యూస్) :):**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను ఆశీర్వదించి అఖండ విజయాన్ని కట్టబెట్టిన తెలంగాణ సమాజానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు . బీజేపీ రెండు ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకున్న సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'ఈ విజయం తెలంగాణ సమాజానికి, ఉపాధ్యాయులకు అంకితం ఇస్తున్నామని అన్నారు.రెండు ఎమ్మెల్సీలు ఏక కాలంలో రావడం చాలా సంతోషం. గత పార్లమెంటు ఎన్నికల్లో ప్రత్యామ్నాయ పార్టీగా బీజేపీని ఆదరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్దీ నెలల్లోనే కాంగ్రెస్ తో సమానంగా తెలంగాణ సమాజం బీజేపీకి ఎంపీ సీట్లు కట్టబెట్టింది . మూడు స్థానాల్లో రెండు కీలకమైనవి. కాంగ్రెస్ సిట్టింగ్ స్థానంలో బీజేపీని గెలిపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మోసం చేశాయని గ్రహించే రాష్ట్ర ప్రజలు బీజేపీని గెలిపించారని కిషన్ రెడ్డి అన్నారు. రెండు ఎమ్మెల్సీల విజయంతో బీజేపీ బాధ్యత మరింత పెరిగిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి బీజేపీపైన ఆనేక తప్పుడు ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత జరిగిన రెండు ఎన్నికల్లో బీజేపీని గెలిపించారని.. కాంగ్రెస్ కు కర్రు కాల్చి వాత పెట్టారని కిషన్ రెడ్డి అన్నారు. శాసన మండలి, సభలో ప్రజల సమస్యలపైన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాం అన్నారు. శాసన మండలి, సభలో తెలంగాణ ప్రజల గుండె చప్పుడు వినిపిస్తాం. తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాల్సిన అవసరం ఉంది. డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేరుతాయన్నారు. ఈ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పాలనకు రెఫరండమని తాము అనడం లేదు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఇప్పటివరకైనా నెరవేర్చాలని గుర్తు చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ గిఫ్ట్ మాకు అవసరం మాకు లేదు.. రాహుల్ గాంధీకి ఇచ్చుకోండి. తెలంగాణ ప్రజలు మాకు గిఫ్ట్ ఇస్తున్నారు.. ఇస్తారు. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి వస్తుందని కిషన్ రెడ్డి కాంగ్రెస్‌ను విమర్శించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి గాలి మాటలకు సమాధానం చెప్పాలా అని షన్‌రెడ్డి ప్రశ్నించారు. సీఎం గాలి మాటలకు సమాధానం, సంజాయిషీ ఇవ్వాల్సిన అవసరం లేదు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో రేవంత్‌రెడ్డి నాపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడారు. ఆ ఆరోపణలకు ప్రజలే సరైన సమాధానం ఇచ్చారు. ప్రజా తీర్పు.. కాంగ్రెస్ పాలనకు చెంపపెట్టులాంటిదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చాలి. రైతులకు ఎకరాకు రూ.15 వేలు, యువతకు నిరుద్యోగ భృతి, ఆడబిడ్డలకు నెలకు రూ.2,500, దళితులకు రూ.12 లక్షలు, ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని ఆ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతున్నాం. జీవో 317 కారణంగా ఇబ్బందులు పడుతున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన ఇద్దురు ఎమ్మెల్సీలను కిషన్ రెడ్డి అభినందించారు.



# తెలంగాణ ప్రీమియర్ లీగ్ వచ్చేస్తోంది

### హైదరాబాద్‌లో కొత్త క్రికెట్ స్టేడియానికి అడుగులు
### 150 ఎకరాల్లో స్టేడియం నిర్మాణం

హైదరాబాద్‌లో కొత్త క్రికెట్ స్టేడియాన్ని నిర్మించాలనుకుంటున్నట్లు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్ రావు తెలిపారు. అలాగే తెలంగాణలో 10 ఉమ్మడి జిల్లాల్లో పది కొత్త మైదానాలను నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. రీసెంట్?గా ఈటీవీ భారత్?కు జగన్ మోహన్ రావు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ ఎక్స్?క్లూజివ్? ఇంటర్వ్యూలో ఆయన కీలక విషయాలు వెల్లడించారు. 'హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అనేది తెలంగాణ మొత్తానికి చెందినది. నాలుగు కోట్ల ప్రజలకు చెందినది. హైదరాబాద్?లో ఒకే మైదానం ఉంది. జింఖానాలాంటి సదుపాయాలున్న స్టేడియాలను 10 ఉమ్మడి జిల్లాల్లో నిర్మించాలనుకుంటున్నాం. రాజీవ్ గాంధీ స్టేడియం సీటింగ్ కెపాసిటీ 37,000. నేను తెలంగాణ ప్రభుత్వాన్ని 100 ఎకరాలకు పైగా భూమిని ఇవ్వాలని అభ్యర్థించాను. అక్కడ 60,000-లక్ష మంది కూర్చునే సామర్థ్యం గల స్టేడియాన్ని నిర్మించాలనుకున్నాము' 'తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని ఇదే విషయంపై అభ్యర్థించాం. దీనికి సానుకూలంగా స్పందిస్తూ 150 ఎకరాలు ఇస్తామని ఆయన అసెంబ్లీలో ప్రకటించారు. మేము 100 ఎకరాలు అడిగితే, ప్రభుత్వం కొత్త స్టేడియం కోసం 150 ఎకరాలు ఇస్తామని చెప్పింది. అక్కడ 30- 40 మినీ స్టేడియాలు, కార్ పార్కింగ్?తో కూడిన పెద్ద మైదానాన్ని నిర్మిస్తాం. ఒకటి లేదా రెండేళ్లలో మేము ఆ ప్రక్రియను ప్రారంభిస్తాం' అని జగన్? మోహన్ రావు తెలిపారు. బేగంపేట్ విమానాశ్రయానికి సమీపంలో 4,000- 5,000 ఎకరాల భూమితో కొత్త నగరాన్ని నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి నాకు చెప్పారు. అందులోనే క్రీడా సౌకర్యాలను ఏర్పాటు చేయాలనుకుంటున్నామని ఆయన అన్నారు. గోల్ఫ్ అసోసియేషన్, ఇతర అసోసియేషన్లకు అక్కడే భూమి ఇస్తున్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్?కు కూడా అక్కడే 150 ఎకరాల భూమిని కేటాయిస్తారు. ఐపీఎల్?లో తెలంగాణకు చెందిన ఎక్కువ మంది ప్లేయర్లను ఫ్రాంచైజీలు తీసుకోలేదు. సిరాజ్, తిలక్ వర్మను మాత్రమే రెండు ఫ్రాంచైజీలు కొనుగోలు చేశాయి. నేను చాలా ఐపీఎల్ ఫ్రాంచైజీలను మరికొంత మంది ఆటగాళ్లను తీసుకోవాలని అభ్యర్థించాను. కానీ, వారి అవసరాల ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటారు. మన ఆటగాళ్లను ఐపీఎల్?లో తీసుకోవట్లేదు. ముంబయి, కర్ణాటక, చెన్నై (తమిళనాడు) లీగ్?ల్లో ఆడిన ప్లేయర్లను కొనుగోలు చేస్తున్నారు. అందుకే తెలంగాణ ప్రీమియర్ లీగ్ ప్రారంభిస్తున్నాం. ఐపీఎల్?లో ఎంపికయ్యేందుకు ఆటగాళ్లకు ఈ లీగ్ బాగా ఉపయోగపడుతుందని భావిస్తున్నాను. ఐసీసీ



ఛైర్మన్, బీసీసీఐ మాజీ కార్యదర్శి అనుమతి ఇచ్చేందుకు సహకరించారు. తెలంగాణ ప్రీమియర్ లీగ్ కు అనుమతి ఇచ్చినందుకు బీసీసీఐ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ హేమాంగ్ అమీన్?కు ప్రత్యేక కృతజ్ఞతలు. ఐపీఎల్ ముగిసిన తర్వాత జూన్?లో తెలంగాణ ప్రీమియర్ లీగ్ ప్రారంభం కావొచ్చు. టీపీఎల్?ను మొదటి రెండేళ్లు 6-8 జట్లతో ప్రారంభించాలని ప్లాన్ చేస్తున్నాం. ఆ తర్వాత అవసరం అయితే 10 జట్లను ఏర్పాటు చేస్తాం. అపెక్స్ కౌన్సిల్, ఏజీఎంలతో సంప్రదించిన తర్వాత తుది నిర్ణయం తీసుకుంటాం. కొత్త ప్రతిభను ప్రోత్సహించడానికే టీపీఎల్. కొత్త ఆటగాళ్లను తీసుకొని వారికి ఉప్పల్ స్టేడియం, మా అకాడమీలలో కోచింగ్ ఇవ్వాలనుకుంటున్నాం. రాజీవ్ గాంధీ స్టేడియంలో టీపీఎల్ అన్ని మ్యాచ్?లు జరుగుతాయి.

## దక్షిణాఫ్రికా మోస్ట్ అన్ లక్కీ జట్టు

### సెమీస్‌లో ఎక్కువసార్లు ఓడిన జట్టుగా రికార్డు



ఐసీసీ టోర్నీల్లో దక్షిణాఫ్రికాకు ఇంకా దురదృష్టం వెంటాడుతూనే ఉంది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టేబుల్ టాపర్‌గా నిలిచిన దక్షిణాఫ్రికా సెమీస్‌లో మరోసారి ఓడిపోయింది. సెమీస్‌లో ఓడిపోవడం షరా మామూలే అన్నట్టుగా కివీస్ చేతిలో పరాజయంతో ఇంటి దారిపట్టింది. దక్షిణాఫ్రికాలో అగ్రశ్రేణి ఆటగాళ్లున్నారు. మ్యాచ్‌ను నిలబెట్టి నెగ్గించే సత్తా సామర్థ్యం కలిగిన ప్లేయర్లు ఉన్నారు. అయినా ప్రతిసారీ అదే దురదృష్టం ఓటమి రూపంలో వెంటాడుతుంటుంది. లీగ్ దశ వరకూ అద్భుతంగా ఆడి ఆ తరువాత వెనుదిరగడం ఆ జట్టుకు అలవాటుగా మారింది. ఇప్పటి వరకూ ఐసీసీ వన్డే టోర్నీల్లో 10 సార్లు సెమీఫైనల్స్ ఆడిన ప్రోటీస్ జట్టు 9 సార్లు ఓడిపోయింది. సెమీస్‌లో ఎక్కువసార్లు ఓడిన జట్టుగా రికార్డు నెలకొల్పింది. ప్రతిసారీ భారీ అంచనాలతో అడుగు పెట్టడం ఆ తరువాత ఒత్తిడికి గురై ఓడిపోవడం సాధారణమైపోయింది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 1998 తొలి ఎడిషన్ గెలిచిన దక్షిణాఫ్రికా ఆ తరువాత ఏ మెగా టోర్నీలోనూ విజయం సాధించలేదు. 2000, 2002 ఛాంపియన్స్ ట్రోఫీల్లో సెమీ ఫైనల్స్‌కు చేరినా రెండు సార్లు టీమ్ ఇండియా చేతిలో ఓడిపోయింది. 2006, 2013 సీజన్లలో కూడా సెమీస్‌లో అడుగుపెట్టి ఓడిపోయింది. ఇప్పుడు తాజాగా 2025లో కూడా సెమీస్ వరకూ టేబుల్ టాపర్గా నిలిచి న్యూజిలాండ్ చేతిలో ఓడిపోయింది. వన్డే ప్రపంచకప్‌లో కూడా దక్షిణాఫ్రికా పరిస్థితి ఇలానే ఉంది. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ సంయుక్తంగా ఆతిథ్యమిచ్చిన 1992 ప్రపంచకప్ వాస్తవానికి దక్షిణాఫ్రికాకు తొలి వరల్డ్ కప్. మొదటి ప్రయత్నంలోనే సెమీస్‌కు చేరింది. వర్షం కారణంగా ఇంగ్లండ్ చేతిలో ఓడిపోయింది. 1999 ప్రపంచకప్‌లో కూడా సెమీస్‌లో అడుగుపెట్టి ఆస్ట్రేలియాతో గెలవాల్సిన మ్యాచ్ను టై చేసుకుంది. రన్‌రేట్ ఆధారంగా ఆస్ట్రేలియా ఫైనల్‌కు అర్హత సాధించింది. ఆ తరువాత 2007లో ఆస్ట్రేలియా చేతిలో, 2015లో న్యూజిలాండ్ చేతిలో ఇదే పరిస్థితి. 2015 సెమీఫైనల్ అయితే పూర్తిగా దక్షిణాఫ్రికా స్వయం కృతాపరాధం. ఈ మ్యాచ్‌లో వర్షం కారణంగా 43 ఓవర్లకు మ్యాచ్ కుదించడంతో ప్రోటీస్ జట్టు నిర్ణీత 43 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 281 పరుగులు చేసింది. డక్‌వర్త్ లూయిస్ నిబంధనల ప్రకారం కివీస్ టార్గెట్ 298 అయింది. ఈ మ్యాచ్‌లో గ్రాంట్ ఇలియట్‌ను రన్ అవుట్ చేసే ఛాన్స్‌ను దక్షిణాఫ్రికా మిస్ చేసుకోవడంతో మ్యాచ్ చేజారిపోయింది. తాజాగా టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్‌లో కూడా ఓటమితో కంట తడిపెట్టుకున్న దృశ్యాలు ఇప్పటికీ క్రికెట్ అభిమానులు మర్చిపోలేరు.

## ఫైనల్లో ఆడనున్న మ్యాథ్యూ హెన్రీ

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్ పోరుకు రంగం సిద్ధమైంది. క్రికెట్ అభిమానులు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తోన్న ఈ తుది పోరులో భారత్ - న్యూజిలాండ్ తలపడనున్నాయి. అయితే ఈ పోరులో భారత్ కు గట్టి సవాల్ ఎదురుకానున్నట్లు తెలుస్తోంది. టీమిండియాను దెబ్బ కొట్టడమే లక్ష్యంగా కివీస్‌కు చెందిన ఓ ప్రమాదకర ఆటగాడు ఈ ఫైనల్ బరిలోకి దిగనున్నాడు. అతడు మరెవరో కాదు న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్ మ్యాథ్యూ హెన్రీ. వాస్తవానికి అతడు గాయం కారణంగా రెండో సెమీ ఫైనల్ మ్యాచ్ లో ఆడలేదు. దీంతో అతడు ఫైనల్ లో కూడా ఆడడని అంతా భావించారు. కానీ ఇప్పుడతడు తుది పోరు బరిలోకి దిగుతాడని స్పష్టత ఇచ్చాడు కివీస్ కెప్టెన్ మిచెల్ సాంట్నర్. దీంతో భారత జట్టుకు ఓ తలనొప్పి వచ్చి పడిందని క్రికెట్ అభిమానులు అనుకుంటున్నారు. ఎందుకంటే మ్యాథ్యూ హెన్రీకి భారత్ పై వన్డేల్లో మంచి రికార్డు ఉంది. అతడు భారత్ పై 11 వన్డేలు ఆడి 21 వికెట్లు తీశాడు. భారత్ పై అతడి బౌలింగ్ యావరేజ్ 21, ఎకానమీ 4.48, స్ట్రైక్ రేట్ 28గా ఉంది. మొత్తంగా ఇది మూడో అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శన ఇది. వన్డేల్లో నెదర్లాండ్, శ్రీలంక తర్వాత భారత్ పై అతడు అద్భుతంగా రాణించాడు. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 గ్రూప్ స్టేజ్ మ్యాచులోనూ.. దుబాయ్ లో భారత్ పై హెన్రీ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఈ మ్యాచ్ లో 5 వికెట్లు తీసి 42 పరుగులు చేశాడు. భారత్ పై అతడికి బెస్ట్ బౌలింగ్ పెర్ఫార్మెన్స్. దుబాయ్ లాంటి స్లో పిచ్ పై తన ఫాస్ట్ బౌలింగ్ తో మ్యాథ్యూ హెన్రీ మంచి ప్రభావం చూపించగలడు. పైగా కెప్టెన్ రోహిత్ శర్మ కూడా తరచుగా అతడి బౌలింగ్ లో వికెట్ కోల్పోతున్నాడు. కాబట్టి అతడు తిరిగి రావడం కూడా భారత్ పై ఒత్తిడి పెంచే విషయమనే చెప్పాలి. ఫైనల్ మ్యాచ్ లో అతడు కీలకంగా రాణిస్తాడనడంలో ఎటువంటి సందేహం లేదు. అతడి నుంచి భారత్ కు ముప్పు ఉందనే చెప్పాలి. కాబట్టి భారత్ జట్టు అతడిని ఎదుర్కొనేందుకు ప్రత్యేక వ్యూహంతో బరిలోకి దిగాల్సిన అవసరముంది.




## భారత్‌కు ఛాంపియన్స్ ట్రోఫీ దక్కేనా.. !

### ఫైనల్‌లో భారత్‌తో తలపడనున్న న్యూజిలాండ్
### ఇప్పటివరకు భారత్‌పై కివీస్‌దే పైచేయి



ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఫస్ట్ సెమీ ఫైనల్‌లో భారత్ 4 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాపై ఘన విజయం సాధించింది. ఈ రెండు జట్లు టైటిల్ కోసం తలపడనున్నాయి. ఈ బిగ్ మ్యాచ్ దుబాయ్ వేదికగా ఆదివారం అంటే మార్చి 9 న జరుగుతుంది. భారత్, న్యూజిలాండ్ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ ఆడడం ఇది రెండోసారి. 2000 సంవత్సరంలో కెన్యాలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ లో భారత్ పై న్యూజిలాండ్ పై నాలుగు వికెట్ల తేడాతో గెలిచింది. ఇక 2021 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్లోనూ భారత్ పై కివీస్ దే పై చేయి. ఈ మ్యాచ్ లో భారత్ ను న్యూజిలాండ్ 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. న్యూజిలాండ్ గెలిచిన రెండు ఐసీసీ టోర్నీలో భారత్ పైనే గెలవడం విశేషం. ఈ రెండు ఫైనల్స్ లో ఓటమికి ప్రతీకారం తీర్చుకోవటానికి భారత్ కు ఇది మంచి అవకాశం. భారత్ విషయానికి వస్తే 2002లో గంగూలీ కెప్టెన్సీలో శ్రీలంకతో కలసి జాయింట్ విన్నర్‌గా నిలిచింది. శ్రీలంక ఆతిథ్యమిచ్చిన ఈ టోర్నీ ఫైనల్ వర్షం కారణంగా జరగలేదు. 2013 లో భారత్ ధోనీ కెప్టెన్సీలో ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్ గెలిచింది. ఇంగ్లాండ్ వేదికగా జరిగిన ఈ ఫైనల్లో 5 పరుగుల తేడాతో విజయం సాధించింది. అయితే భారత జట్టు, న్యూజిలాండ్ ఐసీసీ ఫైనల్స్‌లో తలపడటం ఇదేం తొలిసారి కాదు. గతంలో రెండు సార్లు ఫైనల్స్‌లో ఢీ కొన్నాయి. మొదటగా 2000 ఐసీసీ నాకౌట్ ట్రోఫీ ఫైనల్. ఈ పోరులో భారత్ పై న్యూజిలాండ్ విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో క్రిస్ కెయిర్న్స్ అద్భుత సెంచరీతో (113 బంతుల్లో 102) మ్యాచ్ విన్నింగ్ నాక్ ఆడి విజయాన్ని లాగేసుకున్నాడు. అప్పుడు భారత జట్టుకు గంగూలీ సారథిగా వ్యవహరించగా, న్యూజిలాండ్ కు స్టీఫెన్ ఫ్లెమింగ్ సారథిగా వ్యవహరించాడు. మొదట భారత జట్టు 50 ఓవర్లలో 264/6 చేయగా.. అందులో గంగూలీ 117 శతకం బాదాడు. సచిన్ 69 పరుగులు చేశాడు. అయితే మిడిలార్డర్ లో రాహుల్ ద్రావిడ్, వినోద్ కాంబ్లీ, యువరాజ్ సింగ్ విఫలయ్యారు. అనంతరం భారత జట్టు నిర్దేశించిన లక్ష్యాన్ని కెయిర్న్స్ సాయంతో న్యూజిలాండ్ ఛేదించింది. అయితే ఈ టోర్నమెంట్ తర్వాత నుంచి ఇప్పటివరకు న్యూజిలాండ్ ఒక్క వైట్-బాల్ ఐసీసీ టైటిల్ కూడా సాధించలేదు. 2015, 2019 ప్రపంచ కప్ ఫైనల్స్ కు చేరుకున్నప్పటికీ పరాజయాన్ని అందుకుంది. ఈ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో గ్రూప్ స్టేజ్ ఆఖరి లీగ్ మ్యాచ్ లో కివీస్ - జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్ లో భారతే గెలిచింది. కానీ న్యూజిలాండ్ మాత్రం మనోళ్లపై గట్టిగానే ఒత్తిడిని తీసుకొచ్చింది. కాబట్టి ఈ సారి కూడా ఫైనల్ లో కివీస్ ను తక్కువ అంచనా వేయలేం.



# ఐపీఎల్ 2025 లో బీసీసీఐ కఠిన నిబంధనలు

### ఆటగాళ్ల క్రమ శిక్షణ కోసం కొత్త ఆంక్షలు!!




ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 త్వరలోనే మొదలు కానుంది. మొత్తం 10 ఫ్రాంచైజీలకు కొత్త నిబంధనలు అమలు చేయనుంది బీసీసీఐ. ఈ నిబంధనలు ఆటగాళ్లతో పాటు కుటుంబసభ్యులకు కూడా వర్తించనుంది. ఒక్కమాటలో చెప్పాలంటే ఇవి కాస్త కఠినమైన ఆంక్షలే. ఆటగాళ్లు ఇకపై టీమ్ బస్సులోనే ప్రయాణ చేయడం, కుటుంబసభ్యులు డ్రెస్సింగ్ రూమ్స్‌లో ప్రవేశించకూడదనే నిబంధనలు ఉన్నాయి. ఐపీఎల్‌లో పాల్గొనే ఆటగాళ్లు ప్రాక్టీసు కోసం టీమ్ బస్సులోనే ప్రయాణించాల్సి ఉంటుంది. వ్యక్తిగత వాహనాల్లో రాకూడదు. ఐపీఎల్ మ్యాచ్ అనంతరం జరిగే ప్రజంటేషన్ వేడుకల్లో స్లీవ్‌లెస్ జెర్సీలు ధరించకూడదు. ఫార్మల్ డ్రెస్సింగ్ ఉండాలి. ఇది పాటించకపోతే మొదటిసారి వార్నింగ్ ఇస్తారు. రెండోసారి జరిమానా విధిస్తారు. ఆటగాళ్లు తమ గుర్తింపు కార్డును విధిగా వెంట తెచ్చుకోవాలి. ఐపీఎల్ ప్రాక్టీసు రోజుల్లో కుటుంబసభ్యులు, స్నేహితులు డ్రెస్సింగ్ రూమ్‌లో ప్రవేశించడానికి వీల్లేదు. మ్యాచ్ ప్రాక్టీసు జరిగేటప్పుడు మాత్రమే సిబ్బందిని డ్రెస్సింగ్ రూమ్‌లోకి అనుమతిస్తారు. ఆటగాళ్ల స్నేహితులు, కుటుంబసభ్యులు ఇతర వాహనాల్లో ప్రయాణం చేయాలి. బౌండరీ లైన్ వెలుపల ఉన్న ఎల్ఈడీ బోర్డులపై బంతిని కొట్టకూడదని బీసీసీఐ హెచ్చరించింది. ఆటగాళ్లలో మరింత క్రమశిక్షణ పెంచేందుకే కఠినమైన నియమాలు అమలు చేస్తున్నట్టు బీసీసీఐ తెలిపింది.

## షమీ మంచి నీళ్లు తాగడం నేరం కాదు

### క్రికెటర్‌కు బాసటగా ముస్లిం మత పెద్దలు

చాంపియన్స్ ట్రోఫిలో ఆడుతున్న భారత ఆటగాళ్ల ఏకాగ్రతను దెబ్బతీసేలా మహమ్మద్ షమీపై కొంత మంది చేస్తునన విమర్శలు మంచిదని కాదన్న ముస్లిం మత పెద్దలు అంటున్నారు. ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో మహమ్మద్ షమీ ఎనర్జీ డ్రింక్ తాగుతున్న వీడియో వైరల్‌గా మారింది. ప్రస్తుతం రంజాన్ మాసం నడుస్తోందని ముస్లింలు అందరూ రోజా ఉపవాసాలు పాటించాలని భావిస్తున్నారు. కనీసం మంచి నీళ్లు కూడా తాగరని అంటున్నారు. ఈ నిబంధనను షమీ ఉల్లంఘించాడని కొంత మంది మత పెద్దలు ఆరోపణలుచేస్తున్నారు. క్రీడాకారులు మైదానంలో ఆడుతున్నపుడు గ్లూకోజ్ వాటర్ లేదా మరేదైనా డ్రింక్స్ తాగుతారు. బాడీ అలసిపోకుండా ఉండేందుకు ఎనర్జీ కోసం ఇలా చేస్తారు. ఒకవేళ ఏదైనా ఆట ఆడుతున్నపుడు దాహం వేసినా ఎనర్జీ డ్రింక్ తాగకపోతే అది డీహైడ్రేషన్‌కు గురై కళ్లు తిరిగే అవకాశం ఉంటుంది. అందువల్లనే క్రీడాకారులు మైదానంలో కాస్త బ్రేక్ తీసుకుని మరీ డ్రింక్స్ తాగుతారు. అందుకే షమీ తప్పేమీ చేయలేదని.. చాలా మంది మద్దతు తెలుపుతున్నారు. పవిత్ర మాసంలో ఉపవాసాలు ఉండాలి కానీ.. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి.. మినహాయింపును ఇస్లాం ఇచ్చిందని ముస్లిం పర్సనల్ లా బోర్డు ప్రతినిధి తెలిపారు. షమీని నిందించడం కరెక్ట్ కాదని అత్యధిక మంది ముస్లిం మత పెద్దలు స్పష్టం చేస్తున్నారు. పాకిస్తాన్ ఆటగాళ్లు అందరూ అదే పని చేస్తున్నారన్న సంగతిని గుర్తించాలని అంటున్నారు. షమీపై ఇలాంటి ఆరోపణలు చేస్తున్న వారెవరికీ ఇస్లాంపై సరిగ్గా అవగాహన లేదని ఎక్కువ మంది ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొత్తంగాషమపై కొందరు చేసిన విమర్శలు అసూయతోనే చేశారని అంటున్నారు.



జై భీమ్ POWER OF PEOPLE

# శ్రీలీలకు ఆఫర్ల మీద ఆఫర్లు..

శ్రీలీల ప్రధానంగా తెలుగు, కన్నడ సినిమాల్లో హీరోయిన్ గా నటిస్తుంది.



ఆమె 2017లో చైల్డ్ ఆర్టిస్ట్‌గా తన కెరీర్‌ను ప్రారంభించింది. 2019 కన్నడ కిస్‌తో పాటు తెలుగులో పెళ్లి సందడి, ధమాకా వంటి చిత్రాలతో మంచి పేరు తెచ్చుకుంది. తెలుగు ఉత్తమ నటిగా అవార్డును గెలుచుకుంది ఈ బ్యూటీ. తర్వాత తెలుగు వరుస సినిమాలు చేస్తు బిజీగా ఉన్న ఈ వయ్యారి గురించి కొన్ని విషయాలు తెలుసుకుందాం రండి.. 14 జూన్ 2001న డెట్రాయిట్ లోని మిచిగాన్ లో ఒక తెలుగు కుటుంబంలో జన్మించింది శ్రీలీల. బెంగుళూరులో పెరిగింది. ఆమె తల్లి స్వర్ణలత బెంగళూరులో గైనకాలజిస్ట్. స్వర్ణలత పారిశ్రామికవేత్త సూరపనేని శుభాకరరావుతో విడిపోయిన తర్వాత స్వర్ణలతకు లీల జన్మించింది. తన చిన్నతనంలోనే 5 ఏళ్ల వయసులో భరతనాట్యంలో శిక్షణ ప్రారంభించింది. ఆమె డాక్టర్ కావాలని కోరికతో 2022లో ఆమె చివరి పూర్తి చేసింది ఈ వయ్యారి. 2017లో చిత్రాంగద అనే తెలుగు హారర్ సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసింది. ఈ సినిమలో ప్రధాన పాత్రలో కనిపించిన సింధు తోలాని చిన్నప్పటి పాత్రలో నటించింది . తర్వాత కిస్ అనే కన్నడ చిత్రంతో తొలిసారి కథానాయకిగా కనిపించింది. 2021లో పెళ్లి సందడి సినిమాతో కథానాయకిగా తెలుగు చలనచిత్ర అరంగేట్రం చేసింది. ఇందులో ఈమె నటనకి సైమా వైదికపై మోస్ట్ ప్రామిసింగ్ న్యూకమర్ అవార్డు అందుకుంది. తర్వాత ధమాకా చిత్రంలో హీరోయిన్ గా నటించి బ్లాక్ బ్లాక్ బస్టర్ అందుకుంది. దీనికి సైమా ద్వారా ఉత్తమ నటి అవార్డు అందుకుంది. తర్వాత వరుస సినిమాలు చేసింది. 2023లో స్కంద, భగవంత్ కేసరి, ఆదికేశవ, ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్, వంటి సినిమాల్లో నటించగా భగవంత్ కేసరి మాత్రమే ఆకట్టుకుంది. 2024లో గుంటూరు కారంలో నటించిన అది ఆశించిన ఫలితాన్నిఅందుకోలేకపోయింది. అదే ఏడాది పుష్ప 2లో స్పెషల్ సాంగ్ చేసి అలరించింది. ప్రస్తుతం నితిన్ సరసన రాబిన్?హుడ్, రవితేజకి జోడిగా మాస్ జాతర, పవన్ కళ్యాణ్ పక్కన ఉస్తాద్ భగత్ ?సింగ్ చిత్రాల్లో నటిస్తుంది. అలాగే తమిళంలో శివ కార్తికేయన్ హీరోగా వస్తున్న పరాశక్తిలో కథానాయికగా నటిస్తుంది. వీటితో పాటు హిందీలో ఓ సినిమాకి సైన్ చేసింది.

# 300 కోట్లు దాటిన సంక్రాంతికి వస్తున్నాం

విక్టరీ వెంకటేష్ నటించిన సినిమాలు ప్రేక్షకులకి ఏ మాత్రం బోర్ కొట్టించవు. సూపర్ హిట్ కాకపోయిన మినిమం ఆడతాయి. ఆయన నటించిన తాజా చిత్రం సంక్రాంతికి వస్తున్నాం. ఈ మూవీ సంక్రాంతి కానుకగా వచ్చి సూపర్ హిట్ అయింది. థియేటర్లలో రూ. 300 కోట్లకుపైగా వసూళ్లు సాధించి రికార్డు సృష్టించింది.రీసెంట్‌గా 50 రోజులు కూడా పూర్తి చేసుకుంది. 92 సెంటర్లలో 50 రోజులు పూర్తి కావడంతో ఈ మైలురాయి తమ ఎగ్జిబిటర్లు, పంపిణీదారుల అచంచలమైన అంకితభావంతో సాధ్యమైందని, వారు సినిమాను అన్ని మూలలకు చేరేలా చూశారంటూ దర్శకుడు అనిల్ రావిపూడి ఎమోషనల్ ట్వీట్ చేశారు. అయితే ఇంత మంచి హిట్ తర్వాత వెంకటేష్ కథల విషయంలో చాలా జాగ్రత్తలు పడుతున్నాడట. ఏ సినిమా పడితే ఆ సినిమా చేయకుండా ప్రేక్షకులకి మరింత వినోదం పంచేలా సినిమా చేయాలని అనుకుంటున్నాడట. సంక్రాంతికి వస్తున్నాం సినిమా రిలీజ్ తర్వాత వెంకటేష్ దాదాపుగా 25కు పైగా కథలు విన్నాడని టాక్. అయితే వాటిలో వెంకీ ఒక్కటి కూడా ఓకే చేయలేదు అని టాక్ . ఏ మాత్రం కొద్దిగా బాలేదు అని అనిపించినా ఎంత పెద్ద డైరెక్టర్ అయిన కూడా వెంకటేష్ మొహమాటం లేకుండా నో చెప్పేస్తున్నాడట. అందుకు కారణం గత అనుభవాలే మరి. వెంకటేష్ ప్రధాన పాత్రలో రూపొందిన ఎఫ్ 2, ఎఫ్ 3 చిత్రాలు ఎంత పెద్ద విజయం సాధించాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ సినిమాల తర్వాత శైలేష్ కొలను డైరెక్షన్‌లో సైంధవ్ అనే యాక్షన్ సినిమా చేశాడు. ఆ మూవీ పెద్ద డిజాస్టర్‌గా మిగిలింది. ఆ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని సంక్రాంతికి వస్తున్నాం సక్సెస్‌ను కంటిన్యూ చేయాలని భావిస్తున్న వెంకటేష్ కథల విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్నాడట.




# వీరి పిచ్చి పీక్స్‌లోకి వెళ్లింది..

### వంద రూపాయల నోటుపై గాంధీజీ ప్లేస్‌లో అల్లుఅర్జున్ ఫొటో



పుష్ప సినిమాతో బన్నీ (అల్లుఅర్జున్) నేషనల్ అవార్డ్ కూడా అందుకున్నాడు. ఇక రీసెంట్‌గా పుష్ప2 చిత్రంతో పలకరించగా, ఈ మూవీ కూడా సూపర్ డూపర్ హిట్ అయింది. ఏదేమైన పుష్ప ఫ్రాంచైజీతో అల్లు వారబ్బాయి అందరివాడు అయిపోయాడు. ఇప్పుడు ఆయన తదుపరి సినిమాల గురించి చర్చ జోరుగా నడుస్తుంది. పలువురు దర్శకుడు క్యూలో ఉండగా,ముందుగా ఏ డైరెక్టర్‌తో చేస్తాడా అని అందరి ముచ్చటించుకుంటున్నారు. అయితే అల్లు అర్జున్ ఈ విషయంలో ఏ మాత్రం తొందరపడడం లేదు. పుష్ప కోసం అనుకోకుండా ఐదేళ్లు తీసుకున్నానని.. ఇకపై ఏడాదికి రెండు సినిమాలు కాకపోయినా కనీసం ఒక్కటైనా చేస్తానంటూ ఆ మధ్య అభిమానులకు బన్నీ ప్రామిస్ చేశారు. అయితే ఆయనకి ఇప్పుడు ఉన్న మార్కెట్ దృష్ట్యా ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం కాస్త కష్టమే. మొన్నటి వరకు త్రివిక్రమ్‌తో సినిమా అన్నారు. సడన్‌గా రేసులోకి అట్లీ వచ్చారు. త్రివిక్రమ్ సినిమా ఇప్పట్లో ఉండకపోవచ్చని నాగవంశీ కూడా ఆ మధ్య హింట్ ఇచ్చారు. దాదాపు అట్లీ, బన్నీ కాంబో ఫిక్సైపోయినట్లే. అట్లీ ప్రస్తుతం తన టీంతో అల్లు అర్జున్ కోసం స్టోరీ సిట్టింగ్స్ మొదలు పెట్టారు. సన్ పిక్చర్స్ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో ప్లాన్ చేస్తున్నారు. ఇక ఇదిలా ఉంటే అల్లు అర్జున్ క్రేజ్ రోజు రోజుకి ఏ రేంజ్‌లో పెరుగుతుందో మనం చూస్తూనే ఉన్నాం. ఆయనకి ఆర్మీ కూడా ఉంది. కొందరు అభిమానులు బన్నీని ఎక్కడికో తీసుకెళ్లాలని పిచ్చి పనులు చేస్తున్నారు. తాజాగా వంద రూపాయలు నోటుపై బన్నీ ముఖ చిత్రం ఉన్న ఫొటోలు వైరల్ అవుతున్నాయి. గాంధీ తాతని బదులు పుష్పరాజ్ ని పెట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు పుష్పరాజ్ ఫ్యాన్స్. కాని దీనిని కొందరు తప్పు పడుతున్నారు. మీ పిచ్చి పీక్స్ కి వెళ్లిందిగా అని కామెంట్ చేస్తున్నారు.

# రాంగోపాల్‌వర్మకు హైకోర్టులో ఊరట



టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మకి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయన దర్శకత్వంలో వచ్చిన కమ్మ రాజ్యంలో కడప రెడ్లు అనే సినిమాకు సంబంధించి నమోదైన కేసులో విచారణపై హైకోర్ట్ స్టే విధించింది. ఈ సినిమాలోని కొన్ని సన్నివేశాలు కొంతమంది వ్యక్తులను ఉద్దేశించి తీయడంతో పాటు విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉన్నాయని ఆర్జీవీపై మంగళగిరి సమీపంలోని ఆత్మకూరుకు చెందిన బండారు వంశీకృష్ణ సీఐడీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును స్వీకరించిన సీఐడీ పోలీసులు ఆర్జీవీకి నోటీసులు ఇవ్వడంతో పాటు విచారణకు హాజరుకావాలని కోరారు. అయితే సీఐడీ నోటీసులను సవాల్ చేస్తూ ఆర్జీవీ హైకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదు చేసిన కేసును కొట్టేయాలని కోరుతూ హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేశాడు. అయితే ఈ పిటిషన్‌కి సంబంధించి ఆర్జీవీ తరపు న్యాయవాదులు నేడు తమ వాదన వినిపిస్తూ.. 2019లో విడుదలైన సినిమాపై ఇన్నాళ్లకు ఫిర్యాదు చేయడం సమంజసం కాదని వాదించారు. ఈ వాదనను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు, ఐదేళ్ల తర్వాత ఇప్పుడు ఫిర్యాదు చేయడం ఏంటి? అని ప్రశ్నించింది. అలాగే ఈ కేసుపై విచారణకు స్టే విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఆర్జీవీపై సీఐడీ తదుపరి చర్యలు తాత్కాలికంగా నిలిచిపోయాయి.

# ఛావా కోసం కలెక్టర్‌కు విజ్ఞప్తి

బాలీవుడ్‌లో బ్లాక్ బస్టర్ అందుకున్న ఛావా సినిమాను తెలుగులో విడుదల చేయనున్న విషయం తెలిసిందే. మార్చి 07న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా విడుదలకు ముందే చిక్కుల్లో పడింది. ఈ సినిమా తెలుగు వెర్షన్ విడుదలను ఆపివేయాలంటూ ఆంధ్రప్రదేశ్ ముస్లిం ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ జియా ఉల్ హక్ నేతృత్వంలోని బృందం నెల్లూరు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించింది. ఈ లేఖలో ఛావా చిత్రం విడుదలను ఆపివేయాలని ఈ చిత్రం చరిత్రను వక్రీకరించి చిత్రీకరించబడిందని, దీని విడుదల వల్ల రాష్ట్రంలో మత సామరస్యం దెబ్బతినే అవకాశం ఉందని తెలిపారు. ఈ వినతిపత్రంపై నెల్లూరు జిల్లా కలెక్టర్ నుంచి ఎలాంటి ప్రకటన రాలేదు. అయితే సినిమా విడుదలపై తుది నిర్ణయం స్థానిక అధికారులు సెన్సార్ బోర్డు అభిప్రాయాల ఆధారంగా ఉండే అవకాశం ఉంది. మరోవైపు ఈ విషయం సోషల్ మీడియాలో కూడా విస్తృత చర్చకు దారితీసింది, కొందరు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తుండగా.. మరికొందరు ఫెడరేషన్ ఆందోళనలను సమర్థిస్తున్నారు. ఛావా సినిమా విషయానికి వస్తే.. మహారాష్ట్ర యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ పెద్ద కుమారుడు శంభాజీ మహరాజ్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమా వచ్చింది.

# అందం.. అభినయంతో ఆకట్టుకుంటున్న మృణాళిని రవి

మృణాళిని రవి తమిళం, తెలుగు చిత్రాలలో నటించి కథానాయకిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది. సినిమాల్లో ఆమె నటనతో ప్రేక్షకులను తనదైన శైలిలో ఆకట్టుకుంటుంది ఈ బ్యూటీ. ఎప్పుడు సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉంటూ తన సినిమా అప్డేట్స్, ఫొటోలతో అభిమానులను అలరిస్తుంది ఈ ముద్దుగుమ్మ. తాజాగా కొన్ని ఫోటోలను షేర్ చేరేసింది. చీరలో ఈ బ్యూటీని చుసిన కుర్రాళ్ల వావ్, సూపర్ అంటూ కామెంట్స్ పెడుతున్నారు. 10 మే 1995న కేంద్రపాలిత ప్రాంతం అయినా పాండిచ్చేరిలో ఓ సాధారణ తమిళ కుటుంబంలో పుట్టి, పెరిగింది మిర్నాళిని రవి. అందంతో పాటు అభినయంతో ప్రేక్షకులను తనదైన నటనకి ఫిదా చేస్తుంది ఈ బ్యూటీ. బెంగుళూరులోని ఈస్ట్ పాయింట్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ నుండి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్‌లో బ్యాచిలర్ డిగ్రీ పట్టభద్రురాలైంది. బెంగుళూరులోనిలో సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్‌గా పనిచేసింది. నటనపై ఆసక్తితో తన ఉద్యోగాన్ని విడిచిపెట్టింది. తమిళం, తెలుగు భాషలలో సుపరిచితురాలు. డబ్స్మాష్ వీడియోలను అప్‌లోడ్ చేస్తూ సోషల్ మీడియాలో పేరు తెచ్చుకుంది. దర్శకుడు త్యాగరాజన్ కుమారరాజా ఆమె వీడియోలలో ఒకదాన్ని చూసి తనను ఆడిషన్ కోసం పిలిచి తన సినిమాలో ఎంపిక చేసారు. ఆలా 2019లో సూపర్ డీలక్స్ అనే ఓ తమిళ చిత్రంలో ఏలియన్ అమ్మాయిగా సినీ అరంగేట్రం చేసింది ఈ వయ్యారి భామ. తర్వాత అదే ఏడాది వరుణ్ తేజ్ గద్దలకొండ గణేష్ చిత్రంలో ప్రధాన పాత్రలో నటించి తెలుగు తెరకు పరిచయం అయింది. 2023లో సయ్యద్ సోహెల్ కి జోడిగా ఆర్గానిక్ మామా హైబ్రిడ్ అల్లుడు, సుధీర్ బాబుకి జంటగా మామా మశ్చీంద్ర చిత్రాల్లో కనిపించింది. ఇటీవల తమిళ రొమాంటిక్ కామెడీ డ్రామా చిత్రం రోమియో సినిమాతో ఆకట్టుకుంది ఈ అందాల తార.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NUMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEE,TV.COM